Reg. No. 1118. 216036 విడిపత్రిక అణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA, MADRAS. THURSDAY. 30-3-1944 No. 302

చర్చిల్ ప్రభుత్వ ఓటమి

విద్యాబిల్లుపై కామన్సు వోటు

కార్మికపక్ష వైఖరినిగూర్చి గ్రీన్ వుడ్ వివరణ

లండన్, మార్చి 28: నేడు చర్చిల్ ప్రభుత్వం కామన్సుసభలో (ఒక్కవోటుతో) అపజయం పొందినది. విద్యాసంస్థలలో ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయినులకు సమానవేతనము లివ్వవలెనని తేబడినప్రతిపాదన చర్చకు రాగా, పర్యవసానం పై విధంగా తేలింది. చర్చిల్ నేడు రాజుగారిని సందర్శించెను.

ఈడెన్ ప్రకటన

కామన్సుసభలో వోటింగ్ విషయమై సాధ్యమైనంతత్వరలో ప్రభుత్వం తన అభిప్రాయాన్ని ప్రకటించగలదని బ్రిటిష్‌విదేశాంగ మంత్రి ఈడెన్ ప్రకటించెను.

వేతనముల సవరణ ప్రతిపాదించినది కన్సర్వేటివ్‌పార్టీ సభ్యురాలు, కాజాలెట్ కైమెర్ సతీమణి. ప్రభుత్వంలోని కన్సర్వేటివులలో పిన్నవాడగు రిచర్డ్ బట్లర్ (విద్యామంత్రి) ప్రతిపాదనను ఎదిరించెను. సవరణకు అనుకూలంగా 117, ప్రతికూలంగా 116 వోట్లు వచ్చినవి.

ప్రభుత్వానికి ప్రశ్న

వోటింగులెక్క ప్రకటితం కాగానే, సభలో హర్షధ్వనులు చెలరేగినవి. ప్రభుత్వపక్షంనుండి ప్రతిహర్షధ్వనులు వెల్వడినవి.

ప్రతిపక్షవర్గములలో ఒకరు "ఇక ఏం చేయబోతారు మీరు" అని ప్రభుత్వపక్షాన్ని ఉద్దేశించి బిగ్గరగా ప్రశ్నించిరి.

ఈ వోటింగు అసలు విద్యావిషయక చిత్తుచట్టమునకు ప్రతికూలమని విద్యామంత్రి, ఈడెన్‌గారలు భావించరని లేబర్ పార్టీ నాయకుడు గ్రీన్‌వుడ్ ఆశించెను. గ్రీన్‌వుడ్ పలుకులను కొందరు హర్షించిరి. కొందరు నవ్విరి. కొందరు 'కాదు, కాదు' అని కేకలు వేసిరి. ఈ వోటింగు విద్యామంత్రిపై విశ్వాసరాహిత్యాన్ని సూచించదని గ్రీన్‌వుడ్ విశ్వసించెను.

చర్చిల్ ప్రభుత్వం అపజయం పొందడం ఇదే ప్రథమం. కొత్తగా విద్యామంత్రి కీర్తిపరచిన చిత్తుచట్టంలో ఒక అంశంలో ఓటమి సంప్రాప్తించింది.

ప్రతిపక్షవర్గం విశ్వాసరాహిత్యతీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని ఓడించలేదు ఒక స్వల్పాంశంపై చర్చలో కలిగిన ఈ ఓటమి ప్రభుత్వాన్ని ఇబ్బందిపరచవచ్చును గాని, అంతకన్నా విశేషించి దీని కేప్రాముఖ్యమూ లేదు. శాంతిసమయంలో సైతం ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం రాజీనామా ఇచ్చే ఆచారం లేనేలేదు. వివాద కారణమైన అంశంపై వివిధపక్షములు కలిసి ఏదో ఒక విధంగా అంగీకారానికి రావడమే మామూలు.

కార్మికపక్ష వైఖరి

"మీ పార్టీ హాండ్లింగ్ తా గవర్నమెంటుకు వ్యతిరేకంగా వోట్ చేస్తామని

4వ పేజీ చూడుడు

'ఐర్లండును కోరినట్లే రష్యాను కోరుతారా?'

కామన్సులో ప్రశ్న 'లేదు' అని ఈడెన్ సమాధానం

లండను, మార్చి 28:

అమెరికా ఐర్లండు నడిగినట్లుగానే, జపానుకాపుబాటిని తిరిగివేయవలసిందని రష్యా ప్రభుత్వాన్ని బ్రిటన్ కోరుతుందా? అని అడిగిన ప్రశ్నకు 'కోరదు' అని ఈడెన్ బదులుచెప్పెను.

ప్రశ్నించినవాడు జాన్ బీటిల్ లేబర్ పార్టీ సభ్యుడు.

పోర్చుగల్, స్పెయిన్, టర్కీ, స్వీడన్, స్విట్జర్లాండు తటస్థ అక్షరాజ్య రాయబార స్థావర రాజ్యముల నన్నిటినీ ఐర్లండును అమెరికా కోరినట్లు, కోరవలెనని ప్రభుత్వానికి సంకల్పంవున్నదా? అనికూడా జాన్ బీటిల్ ప్రశ్నించెను.

ఐర్లండుకు ఆదేశాలకు పరిస్థితిలో చాల తేడాలున్నవని ఈడెన్ సమాధానమిచ్చెను.

ఐర్లండ్ : కామన్వెల్త్

లండన్, మార్చి 28:

పరప్రభుత్వం, ఎంత మిత్రరాజ్యమైనాసీ గాక, బ్రిటిషు కామన్వెల్త్ రాజ్యాలతో ముందుగా సంప్రదించక ఒక కామన్వెల్త్ రాజ్యం విషయమై ఆ ప్రభుత్వం చర్యకు పూనుకునేందుకు బ్రిటన్ సమ్మతించదని హామీ కావలెనని లేబర్‌పార్టీ సభ్యుడు జాన్ బీటిల్ కోరెను.

ఐర్లండు ఇంకను కామన్వెల్త్ రాజ్యంగానే పరిగణింపబడుతున్నదని బీటిల్ వాదం.

ఐర్లండునుండి అక్షరాజ్య రాయబారులను తరుమవలెనని అమెరికాకోరిన సందర్భమై సంపూర్ణంగా బ్రిటిషు ప్రభుత్వం, డొమినియన్ ప్రభుత్వాలు అమెరికాలో ఏకీభవించినవని ఈడెన్ నేడు కామన్సు సభలో ప్రకటించెను.

ఉత్తరబర్మాలో విమానయుద్ధము

శత్రువుకు 30 విమానాలు నష్టమైనవి

అస్సాముపై శత్రు విమానదాడి భగ్నము

ఢిల్లీ, మార్చి 28: 5 నెలలనుండి యిక్కడ యుద్ధం జరుగుచుండగా జపాను విమానాలు అపుడప్పుడు మాత్రం అగుపడుచున్నవి. నేడు ఎండ బాగున్నందున జపాను విమానాలు 15 బాంబులు 20 సైనికులు అస్సాము ఉత్తరభాగమున బాంబుచేయ పోయినవి. కాని లక్ష్యముపై మేఘము లెక్కువగా నుండుటచే బాంబులన్ని ఒకేచోటనికి తిరిగి వచ్చుచుండగ అమెరికను విమానాలు నేడుదయం వారి నెదుర్కొని 2 గం॥ సేపు వెంబడించి యుద్ధంచేసినవి. 6 బాంబరులు, 5 ఫైటరులు శత్రువులవి పడిపోయినవి. ఇంకొక అమెరికను విమానదళం వేరొక వైపునుండివచ్చి శత్రు విమానాలను యెదిరించినవి. వారెన్నికూల్చిరో తెలియదు.

"ఇంఫాలు పోయినా చింతలేదు"

న్యూయార్కు టైమ్సు వ్యాఖ్య

న్యూయార్కు, మార్చి 28:

ఇండియాపై జపానుదాడిని విమర్శిస్తు న్యూయార్కు టైమ్సు యిట్లు వ్రాసెను:- ఇంఫాలుపోయినను సైనికదృష్టిలో మిత్రమండలికి గొప్పనష్టంకాదు. శత్రువులు ఆఅడవి ప్రదేశంద్వారా ఇండియాపై పెద్దదాడి జరుపుట అసాధ్యంగా నుండును.

బ్రిగేడియరు జనరలు హోరేసు సీవెలుగారు అమెరికాలోని బ్రిటిషు సైనిక విమర్శకుడు మంగళవారంనాడు యిట్లు తెలిపెను:—మనిపూరు సంస్థానమునందు జపానువారి తిరుగుదాడివలన ఉత్తరబర్మాలో హుకాంగు వాలియందు మిత్రపుర్గోగమన సేనలు త్రిప్పించబడుననుకొనుటకు వీలులేదు.

అని జంబుబూము ప్రాంతములందు అమెరికా, చీనాసైన్యంతోనున్న ఆసోసియేటెడు ప్రెసు యుద్ధవిలేఖరి కె. గోపాలనుగారు వ్రాయుచున్నారు.

స్టిలువెలుగారి విమానదళోద్యోగి కర్నలు హర్వీ వాట్కిన్సుగారు ఒక విమానమునందుండి ఆయుద్ధం చూచిరి. ఒక జపాను తీరో విమానం తమవైపు వస్తూవుండగా తాము దిగువగ ఎగిరి చెట్టువారదాగొంటిమని యు, శత్రువిమానంపై నెగిరిపోయిందని యు చెప్పిరి. ఒక శత్రుబాంబరు యుద్ధంలోనుండి తప్పించుకొని వచ్చి హాంకాంగులోయలో దిగువగా నెగిరి, మరఫిరంగులు ప్రేల్చెను. దిగువనున్న ఫిరంగులు ప్రేలి దాని ఇంజనుకొక దానికి కన్నంపొడువగా అది పొగ జిమ్ముచూ పారిపోయెను. దానిని మన విమానాలు రెండు వెంబడించినవి. అది దక్షిణంగా పోతూవుంటే ఒక జపాను ఫైటరువచ్చి దానిని రక్షించెను.

4 పేజీ చూడుడు

నికలేవు పతనము

ఒడెస్సాసమీపంలో రష్యాసేన

మాస్కో, మార్చి 29: రష్యనులు నికలేవును, గ్వోశ్‌డెట్సును, స్లోబోడ్కాలను పట్టుకొనరని అధికార ప్రకటన. నికోలేవును పట్టుకొనుటవల్ల రష్యనుసేనలు ఒడెస్సాకేవుకు 75 మైళ్లలో ఉన్నారు. నికోలేవు దక్షిణమున బగునదీ సంగమములో గొప్ప నౌకాశ్రయము, రెండేండ్లక్రిందట జర్మను ఆక్రమణలో ఉన్నది.

మిగిలిన యూక్రైనుభాగాన్ని రష్యను ఆక్రమణనుండి తప్పించుటానికి జర్మనులు పన్నిన త్రికోణవ్యూహములో ఒక ముఖ్య కోణమును జర్మనులు పగులకొట్టిరి. ఒక జర్మనులు తమ సేనలను వెనుకకు తెచ్చుకొటానికి ఒడెస్సా గతి. కారణం బెసరేబియా డెనిస్టరునదీసంగమం పాతికమైళ్ల దూరంలోనే ఉన్నవి. ఒడెస్సాకు ఉత్తరముగా ఉన్న సమప్రదేశములో ఉన్న రష్యను సేనలు ఒడెమియానాది వెంట వచ్చిరని రాయిటరువిలేఖరి చెప్పుచున్నాడు. డినిస్టరు పుర్తునదులకు మధ్య ఉన్న జర్మన్, హంగేరియన్, రుమేనియన్ సేనలు చిందరవందరై కార్పేథియన్ కొండలలోకి పారిపోతున్నవి. దక్షిణమున ఉన్న జర్మను సైనికాధికారులలో ఒకరి కొకరికి సంబంధము లేకుండా పోయినది. 12 మంది డివిజను సేనాధికారులు తమ సైనిక కార్యాలయముతో ఎట్టి సంబంధమూ లేక తమ సైనికుల గతి ఏమైనదీ తెలియక ఊరికే అటూ యిటూ కాలు కాలిన పిల్లిలా

4 వ పేజీ చూడుడు

రెండోరంగం ముహూర్తం సమీపిస్తున్నది

ఆర్డరు హెండర్సన్‌గారి అభిప్రాయం

లండన్, మార్చి 28:

యూరోపుమీద మిత్రజేశాలవారు సాగింపనుండే రెండోరంగం దండయాత్ర గూర్చి ప్రస్తావిస్తూ యుద్ధకార్యాలయ ఆర్థిక కార్యదర్శి ఆర్థరు హెండర్సన్ గారు నేడిట్లు చెప్పిరి. గడియారం ముల్లు తిరుగుచున్నది. 12 గంటలు కొట్టేందుకు అయిదు నిమిషములు మాత్రమే తక్కువగా నున్నది. సరిగా 12 అయ్యేసరికి మిత్రసేనలు యూరోపు మీదికి దండయాత్ర ప్రారంభింపగలవు. ఆక్రమిత రాజ్యాల విముక్తికై జరిగే గొప్ప యుద్ధంలో మిత్రబలాలకు అఖండ విజయం తప్పక చేకూరునని నేను ఆశిస్తున్నాను.

రాయిటరు.

విద్యామంత్రి రాజీనామా?

లండన్, మార్చి 29:

విద్యామంత్రి రిచర్డ్ ఆస్టిన్ బట్లర్ ప్రధానమంత్రికి తన రాజీనామాను అందజేసెనని 'డెయిలీ మెయిల్' రాజకీయవిలేఖరి అంటున్నాడు. తన నిర్ణయాన్ని పునర్విచారించుకోవలసిం దని బట్లరును కోరుతున్నారని కూడా ఆ విలేఖరి తెలియజేస్తున్నాడు.

భారతనాయకులను విడుదలచేయవలెను

కేప్‌టౌను భారతీయుల సభలో తీర్మానం

కేప్‌టౌను, మార్చి 28:

కేప్‌టవునులో భారతీయసంఘం సమావేశముగియకపూర్వం యీక్రింది తీర్మానాలు ఆమోదింపబడెను. పెర్గింగ్ చట్టము భారతజాతికే అవమానకరమనియు, నటాలుప్రజలకు కళంకంతెచ్చే అట్టి శాసనమును ప్రభుత్వము రద్దుచేయాలనియు కోరబడెను.

స్వాతంత్ర్యమునకై పోరాటం సాగిస్తున్న ఇండియా ప్రజలపట్ల సానుభూతి చూపుతూ, జాతీయనాయకులను విడుదల చేసి తాత్కాలిక జాతీయ ప్రభుత్వం నెలకొల్పవలెనని ఇండియా ప్రభుత్వమును కోరుతూ మరొక తీర్మానమును సభవారు గానించిరి.

ఇంగ్లండుపై శత్రువిమానదాడులు

లండన్, మార్చి 28:

శత్రువిమానాలు రాత్రి ఇంగ్లండు పశ్చిమ నైరృతి ప్రాంతాలపై దక్షిణ వేల్సుపై దాడిజరిపి, చాలప్రదేశాలలో బాంబులు పడవేసినవి. ఆస్తినష్టం, జననష్టం కొద్దిగా జరిగింది.

11 శత్రువిమానాలు నాశనం చేయబడినవి.

యీనియును వాసులలో ఏకొందరికి మాత్రం విశేష ఆదరాభిమానం జూపకుండా అందరికి సమాన హక్కులు యివ్వాలని కోరబడెను.

రాయిటరు.

విల్కీ అనుమానాలు

అట్లాంటిక్ ప్రణాళికగతి ఏమి?

కనీసం ఒక్కదేశానికైనా వర్తిస్తుందేమోనని ఆశ

మిల్‌వాకీ, మార్చి 28: "ఇంటా, బయటా కూడా మనం దర్శకజ్ఞానమును కోల్పోయినాము. ఈ యుద్ధానికి సంబంధించిన విషాదవ్యవహారములలో ఇదొకటి" అని వెండల్ విల్కీగారు తమ అధ్యక్ష ప్రచారసభలో చెప్పారు.

"అంతర్జాతీయంగా మనం బురదలో దిగబడ్డాం. ఇక ఇంటిదగ్గరా, మనం ఏ లక్ష్యాలకోసరం పోరాడుతూ వున్నామో వాటిని స్థాపింపలేకపోతున్నాం. ఒకదాన్లోని ఓటమి మరో దాన్లో ప్రతిఫలిస్తూ వున్నది."

"మనం ప్రకటించిన లక్ష్యాలను అనుసరించకపోతే, యుద్ధంలో ప్రజకు ఉత్సాహం తగ్గిపోతుంది. ప్రపంచంలో ప్రతిష్ఠకు భంగం కలుగుతుంది. యుద్ధంలోని నైతిక ఉత్సాహాన్ని తీసివేస్తుంది.

"దూరప్రాచ్యం ప్రజలు అట్లాంటిక్ ప్రణాళిక వసిక్ దేశాలకు కూడ వర్తిస్తుందా లేదా అని కలవర పడుచున్నారు.

"కార్డెల్ హల్‌గారు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకూ అట్లాంటిక్ చార్టరు వర్తిస్తుం దని చెప్పారు. కాని ప్రపంచంలో కనీసం ఏదో వొక దేశంలో అయి నా వర్తింపచేయబడునను ఆశతో ఉన్నాను."

కాసినోలో పోరాటము

మందగించెనని మిత్రప్రకటన

ఆంజియోరంగములో స్వల్ప సంఘర్షణలు

లండన్, మార్చి 28: "ఆంజియో సముద్రాగ్రమున పంచమసేన స్థావరములమీద శత్రుప్రజరిపిన మూడు చిన్నదాడులను మన సేనలు తిరుగగొట్టెను. పంచమసేన ప్రధానరంగంలో ఫ్రెంచి సైనికులపై జర్మనుసైనికులు గావించిన దాడికూడా తిరుగగొట్టబడెను.

అన్నిరంగాలలో మన పహరాదళాలకు శత్రుదళాలతో సంఘర్షణలు జరిగెను" అని నిన్నటి మిత్రకార్యాలయప్రకటన తెల్పుచున్నది.

మిత్రవిమానాలు నిన్నటిరోజున పాగి బాస్నాక్ మార్సియానో సెట్టెబోగ్నా అనుచోట్లలో రైల్వేవంతెనలన, రిమిని, ఫోర్లి లందలి విమానాశ్రయాలను బాంబుచేసెను. డాల్మేషియాకోస్తాకు అవలగను, ఇటలీపశ్చిమకోస్తా సముద్రములోను శత్రునావలపై కూడా దాడి జరిగెను.

యుద్ధరంగంమీద మన పోరాట విమానాలు పహరా తిరుగుచుండెను. రెండు శత్రువిమానాలు నాశనమొనర్పబడెను. మనవి 3 తప్పిపోయినవి. యుద్ధరంగంమీద సుమారు 50 శత్రు విమానాలు తిరుగుచుండెను.

కాసినోలో గతవారం జరిగిన తీవ్ర యుద్ధానికి బదులు యిపుడు స్వల్పముగా ఫిరంగికాల్పులు జరుగుచున్నవి. జర్మనుల పశములో నున్న కొంటిసెంటలు డెస్రోసస్ హోటళ్లను గుండ్లదెబ్బలకు గురిఅయ్యెను. మిత్రఫిరంగుల కాల్పులవల్ల శత్రుటాంకులు ఆ హోటళ్లనుండి బయటికి రాలేకపోయెను.

రాయిటరు

అష్టమసేనానాయకులపై విమర్శ

వివరాలు తెలుప వీల్లేదని చర్చిలు ప్రకటన

నెస్టుమినిస్టరు, మార్చి 28:

అష్టమసేనకు చెందిన 3 బ్రిటిషు సేనానులను విమర్శిస్తూ వ్రాయబడిన ఒక గ్రంథములోని విషయములగూర్చి కామన్సు సభలో ప్రస్తావన వచ్చినపుడు ఆ సేనానుల చర్యలగూర్చి వివరాలను బయటపెట్ట వీల్లేనియు, ఆ గ్రంథంలోని వ్రాతలను గూర్చి ఏ విధమైన జాగ్రత్త లేను అంగీకరించుట లేదనియు చర్చిలుప్రధాని నేడు కామన్సు సభలో చెప్పెను.

సేనానులు చేసిన కార్యాలను బహిరంగముగ ప్రచురించకుండా యుద్ధకార్యాలయంవారు వారిని విమర్శించటం న్యాయం కాదని కాప్టెన్ ఫ్రెడరిక్ బెల్లెంగర్‌గారు (కార్మికపక్షం) నుడివిరి.

రాయిటర్.

ఇటలీలో కొత్త బ్రిటిషు హైకమిషనరు

లండను, మార్చి 28:

ఇటలీలోవుండే మిత్రదళసహాయసంఘమునకు యింతవరకు ఛైర్మన్‌లో బ్రిటిషు రాయబారిగానుండిన సర్. నోల్ చార్లెస్‌గారిని బ్రిటిషు ప్రతినిధిగా హారాల్డు మాక్మిలన్‌గారికి బదులు నియమిస్తారని అధికార ప్రకటన త్వరలో వెలువడనున్నది. అతడు బ్రిటిషు హైకమిషనరు అని పిలువబడును. సర్. చార్లెస్‌గారు యిదివరకే లండనునుండి యిటలీకి పయనమై వెళ్లిరి.

బాడోగ్లియో ప్రభుత్వముతో సరాసరిగా సంబంధాలను స్థాపించుకోటానికి యిటీవల సోవియటు ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలిపినందున వారు ఇటలీలో రాయబారిని పెట్టారేమోయని సందేహం కలిగెను. సోవియటుప్రభుత్వం ఇటలీలో రాయబారిని పెట్టలేదు. బ్రిటిషు అమెరికా ప్రభుత్వాలుకూడా ఆర్మిస్టిసు వుండే పర్యంతం ఇటలీలో రాయబారులను నియమించరు.

రాయిటరు.

కస్తూరిబాయ్ స్మారకనిధి వసూళ్లు

కలకత్తా, మార్చి 28:

శ్రీమతి కస్తూరిబాయ్‌గాంధి స్మారక నిధికి కలకత్తాలో ఒకలక్ష 80 వేల రూపాయలు వసూలయ్యెనని నిధి కార్యదర్శి ఏ. వి. ప్రభూరుగారు ప్రకటించుచున్నారు.

సర్ సి. పి.

తిరువాన్కూరు దివాను సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు కొద్దివారాల పాటు శెలవుమీద వెళ్లెదరని తెలియుచున్నది.

A. R. P.

STIRRUP PUMPS

BRITISH MADE, STRONG & USEFUL

Complete with brass non-corrosive rubber - covered barrel with ball valve and strainer, footrest, convenient handle and with 30 feet best quality, rubber hose and brass dual nozzle.

PRICE Rs. 20 EACH.

DELIVERY FROM STOCK

SPECIALLY DESIGNED FOR A. R. P.

BUT ALSO USEFUL FOR

WASHING CARS ETC., & FOR SPRAYING GARDENS & TREES.

MARSHALL SONS & CO. (INDIA), LTD.,

ENGINEERS

MARSHALLS BUILDING, = = MADRAS.

AAS

S. S. S.

సమయగీతిక

"మండుచున్నవి ధరలు ప్రచండముగను
దాన, నెదికొన్న, ధనమెల్ల దండుగెయగు;
మానమానంబు వీలైనమాత్రమునె
కొనుము "ఎస్. ఎస్. సి" ధనవృద్ధి కోరుదేని"

కొనుడు

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు

S. S. S. 24

ఒకే పిల్లకు ఇద్దరు తల్లులు!

ఫైజాబాదు, మార్చి 28: అడ్డాలలోని ఒక బిడ్డను పెట్టుకొని, తన యింటి వెలుపల వీథిలో నాదం లేనాదని తగవులాడుకొంటూ వున్న యిద్దరు 'తల్లుల' తగాయిదాలో తీర్పరిగా చిక్కుకొన్న ఫైజాబాదు పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు ఆర్. కె. గోయల్‌గారు దేవుడు మేలుచేయబట్టి, బహు సునాయాసంగా వారి తగాదాను తీర్చి ఆ చిక్కునుండి బయటపడగలిగారు. ఒకరిని మించి ఒకరు శర పరంపరగా వాదులాడుకొంటూ ఆ యువతులిద్దరూ కొంతసేపటికి తమ వాక్కుల సూంతో నిరిగిపోయి, అతీగతీ తేలక తమ తగాదాను తీర్చమని గోయల్‌గారి నాశ్రయించిరట. ఈ ధర్మపంకటంలో తుణకాలం ఆయనకే మీ పాలుపోలేదు. ఇంతలోనే మెరుపు మెరిసినట్లు ఆయన కొక ఉపాయం తోచింది కాబోలు, వెంటనే ఆ బిడ్డ నొకబల్లమీదకూర్చోబెట్టి, ఆయిద్దరు తగవరులలో పరమ వాదులాడియైన యువతిని మొదట పిలిచి "ఏదీ బిడ్డను బుజ్జగించి పిలుచుకో, చూడా" మన్నాడు. ఆవిడ అలాగేనని తెచ్చి పెట్టుకొన్న ప్రేమతో ఎంతో బుజ్జగించిచూచింది. కాని, బిడ్డ ససేమిరా ఉలకలేదు, పలకలేదు. తరువాత రెండవ యువతినీ అలాగే ఆడ్డాపించాడు పోలీసు అధికారి. ఆమె దగ్గరకు పిలిచిందో లేదో వెంటనే ఆబిడ్డ పరమానందంతో ఉరుకులూ పరుగులమీద ఆమెచేతుల్లోకి వచ్చి వాలింది.

ఇంకేముంది? మొదటి ముద్దరాలిని చీకొట్టి, రెండవ ఆమెకు బిడ్డ నిప్పించి పంపినాడు పోలీసు సూపరింటెండెంటు.

ARP

30-3-44 గురువారం
ఉదయం 9-30 గం॥ల నుండి
9-45 గం॥ల వరకు

రక్షణ తీసుకొను
ప్రాక్టీసు జరుగును
సైరెన్ మ్రోగినప్పుడు
దాగియుండుడు.

టెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లాబోర్డు తా॥ రోడ్డు పనులకు సంబంధించిన మెయింటెనెన్సు పనులకు 1944-45 సం॥మునకు సీల్డు టెండర్లు తూర్పుగోదావరి జిల్లాబోర్డు యింజనీరుగారి ఆఫీసులో ది 10-4-1944 తేదీ సాయంకాలము 4 గంటలవరకు ఆఫీసువున్న రోజులలో పుచ్చుకొనబడును. సదరు టెండర్లు జిల్లాబోర్డు యింజనీరుగారి ఆఫీసులో ది 11-4-1944 తేదీని పగలు 1 గంటకు తెరువబడును. సదరు టెండర్లకు సంబంధించిన యితర సంగతులు షరతులు వగైరా సదరు ఆఫీసువద్ద ఆఫీసు వుండే రోజులలో దొరకును.

తూ॥గో॥జి॥బోర్డు యింజనీరు ఆఫీసు
కాకినాడ
24-3-1944

కె. రామచంద్రరావు,
L.F. అసిస్టెంటుయింజనీర్
రామచంద్రాపురం, ఇన్‌ఛార్జి
ఆఫ్ డి॥బోర్డు యింజనీర్.

నోటీసు

మద్రాసు హైకోర్టు ఫయిలు
ఓ. పి. 57/44

శ్రీరాజా మల్రాజు లక్ష్మీ వెంకయ్యమ్మారావుగారి విల్లును గురించి.

పిటీషనరులు:-శ్రీ రాజామల్రాజు రమాదేవమ్మగారు, మరివక్కరు.

రెస్పాండెంట్లు:-శ్రీరాజామల్రాజు వెంకట నరశింహ్యారావు బహద్దరు జమీందారుగారు, వగయిరా.

లేటు శ్రీ రాజా మల్రాజు లక్ష్మీ వెంకయ్యమ్మారావు బహద్దరు జమీందారిణీగారు మద్రాసులో 6-10-1918 తారీఖున వ్రాయించిన విల్లును పురస్కరించుకుని "లెటర్సు ఆఫ్ అడ్మినిస్ట్రేషన్" కొరకు, సదరు విల్లులో ఉదహరింపబడిన "లెగటీ" శ్రీరాజామల్రాజు వెంకట విజయకుండారావుగారు మైనరు అయినందున తల్లి రమాదేవమ్మగారు సంరక్షకురాలుగా పిటిషన్ దాఖలుచేసినారని యిందు మూలముగా తెలియజేయడమయినది. యిస్టేటు యొక్క విలువ రు 3,86,000/-లు గాను, నికరము రు 3,11,100/-గాను తెలియజేయడమైనది

బి. వి. రామనరసు,
పిటీషనరు తరఫు అడ్వకేటు.

శతపుట కృష్ణాభ్రక భస్మం

మధుమేహము, అతిమూత్రము, మూత్రపు చురుకు, మంట, శుక్లనష్టము, పొడిదగ్గు. మొదలగు సమస్త మేహవ్యాధులకు శ్రేష్ఠమైనది. గర్భిణులు గూడ వాడవచ్చును అనుపానము, పథ్యము మందుతో పంపబడును. 20 దినములకు 1 తులం రూ 4

చరకాశ్రమము,
92, అగ్రహారం: గుంటూరు

మధుర పాండియన్ ఇన్‌స్యూరెన్సు
(అన్నివిధములు అగ్నిప్రమాద సంరక్షణ మునకు మాత్రము) కంపెనీకి గానుపుత్సాహముతో పనిచేయు అనుభవము పలుచుబడిగల సబ్-ఏజంట్లు కావలెను. ఈ దిగువ ప్రథమ ఏజంట్లకు వ్రాయుడు,
K.M.S. లక్ష్మణయ్యర్ & సన్సు,
శివాలయ వీధి, బెజవాడ
మెయిన్‌రోడ్డు, కాకినాడ
మండపంవారి వీధి, విజయనగరం

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొపయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గో॥ జిల్లా

ఘనసారచందిని
ఎముకు, పసిమి, తెలుపుగల శిశువులు, మూత్రపు మంట, స్త్రీల కనుమరుగువ్యాధులకు వజ్రాయుధం అనుపానమునకు చందిని అత్తరు సహా పెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-9.
పి. శి. ఎ. అందు కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.
మదరాసు బ్రాంచి —7, సీతమొదలితిరి, బాక్సిటాన్, పెరెత్తు ఆఫీస్ ఎదురుగ.

గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర శు॥ షష్ఠి
1944 సం॥ మార్చి 30 గురువారం
సు॥ మ ప 9-57 మృ రా 1-18 శేష ప ఉ 8-6 తిథి వర్జ్యంలేదు.
శు॥ సప్తమి మార్చి 31 శుక్రవారం
సు॥ మ ప 10-5 ఆర్ద్రా రా 2-23 వర్జ్యం ప 10-10 మొ 11-50 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ చైత్ర శు॥ షష్ఠి
గురువారము

చర్చిల్ ఏమంటాడు?

—(*)—

అమెరికా అధ్యక్షపదవికి అధ్యర్థిగా పోటీచేస్తున్న వెండెల్ విల్కీ మిత్రరాజ్యములు యుద్ధాశయాలను గురించి ప్రసంగిస్తూ నిన్న ఈవిధంగా చెప్పాడు:

"ఈ యుద్ధం సాగించడంలో మన ప్రధానోద్దేశం ఏదైతే వుందో దానిని ఇంటా, బయటాకూడా కోల్పోయినాము. అంతర్జాతీయంగా మనం భూమిలో ఇరుక్కున్నాము. దేశంలోనా, మనం ఏ ప్రయోజనంకోసమైతే పోరాడుతామన్నామో ఆ ప్రయోజనాలను సాధించేందుకు సమర్థులంగా లేము. . . . . ప్రకటించిన ప్రధానోద్దేశాలను అమలు జరుపలేకపోవడం వాస్తవ, మన ప్రజల్లో రక్తోత్సాహం క్షీణిస్తుంది, ప్రపంచంలో మన ప్రతిష్ఠ భంగ మేర్పడుతుంది, యుద్ధంలో నైరాశ్యోత్సాహం నశిస్తుంది.'

బ్రిటను, అమెరికాల యుద్ధాశయాలను గురించి వెండెల్ విల్కీ చేసిన హెచ్చరిక చక్కటి తరుణంలో వెలువడిందని చెప్పవచ్చు. ఐరోపాలోనూ, ఆసియాలో కూడా యుద్ధం అతి క్లిష్టమైన చరమ దశలో కొచ్చింది. అంతిమ విజయం లో విశ్వాసం వెల్లడించుతున్నప్పటికీ, విజయసిద్ధికి ఇతోధికమైన త్యాగం అవసరమని మిత్రనాయకులు అనుదినం ప్రబోధిస్తూనే వున్నారు. కాని, ఈ ప్రబోధం ప్రజల చెవికెక్కడం లేదని విల్కీ భావిస్తున్నాడు. మిత్రనాయకులు చెప్పేమాటలకూ, చేసేచేతలకూ సమన్వయం ఎక్కడా లేకపోవడమే ఇందుకు ముఖ్య కారణం కావచ్చు.

ఇంతవరకు మిత్రరాజ్యాలయొక్క సమరోద్దేశాలను సాధికారంగా స్పష్టపరుస్తూ వెలువడిన పత్రం అట్లాంటికు ప్రణాళిక వొక్కటే ఈ ప్రణాళికలో ప్రతిపాదించబడిన అష్ట సూత్రాలూ, అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టు నిర్వచించిన చతుర్విధస్వాతంత్ర్యాలూ చేరి, యావత్ప్రపంచానికి శాంతి, స్వాతంత్ర్య, సౌభాగ్యాలను చేకూర్చగల పని ప్రజలాశించారు

కాని, అట్లాంటికు ప్రణాళిక యూరపుఖండానికే తప్ప, బ్రిటిషు సామ్రాజ్యస్థమైన ఇండియా, బర్మా మొదలైన దేశాలకు వర్తించదని, బ్రిటిషు సామ్రాజ్యవిచ్ఛిత్తికిగాను తాను ప్రధాన మంత్రిపదవిని చేపట్టలేదనీ, చర్చిల్‌మంత్రి ప్రకటించిన మొదలు మిత్రనాయకుల ప్రకటనలకు విలువడిపోయింది. మిత్రుల యుద్ధాశయాలను గురించి ప్రజల్లో అవిశ్వాసం వ్యాపించింది. తుదకు మిత్రరాజ్య ప్రధాన భాగస్వాములు ఆదర్శాలలోనే పరస్పర వైరుధ్య సూచనలు పొడగట్టినవి. బ్రిటను, అమెరికా దేశాల్లో అప్పుడే ఈ విషయమై ఆందోళన బయలుదేరింది. 'లండను టైమ్సు' పత్రిక ఇంతకాలంగా మూగనోము నోచి, చర్చిల్ ఆడినమాటకు అర్థ మిదికా దిది' అంటూ ఇప్పుడు వ్యాఖ్యానాని కుపక్రమించింది. లిబరల్, స్వతంత్ర, సోషలిస్టు పక్షాలకు చెందిన 70 మంది పార్లమెంటు సభ్యులు ప్రధానమంత్రి ప్రకటనల పట్ల అసంతృప్తిని ప్రకటించి, ఈ విషయం కామన్సుసభలో చర్చించటానికి ప్రయత్నిస్తున్నారు. చర్చిల్ మంత్రి గతవారం కామన్సులో ఈ విషయమై ముచ్చటిస్తూ 'యుద్ధగతి మారుతున్న కొద్దీ, అట్లాంటికు సూత్రాలను గురించి మరికొంత స్పష్టీకరణ అవసరమే'నని అంగీకరించాడు. కాని, ఈ పునర్విచారణ ఐరోపా దేశాలకు మాత్రమేనో, లేక ఇండియా మొదలైన ఆసియాఖండస్థ దేశాలకు కూడా వర్తిస్తుందో ఆ విషయం సందిగ్ధంగానే వుంచాడు. మొన్నీ మధ్య చర్చిల్ ప్రధాని చేసిన యుద్ధ సమీక్షలో 'ఎడతెగని అత్యాశలుగల వ్యక్తిని నేగాను' అని తనతరపునా, తనపక్షం తరపునా బహు యుక్తిగా ప్రచారం చేసుకొన్నాడే గాని, భారత ప్రజాశయాలను తృప్తిపరచటానికి వీసమంతైనా ప్రయత్నించలేదు.

తన అధికారాన్ని స్థిరంగా పాదుకొల్పుకునే వుద్దేశంతో చర్చిల్ మంత్రి మొన్ననే అతినిపుణమైన ప్రసంగం చేయడమూ, నిన్నటిరోజున కామన్సుసభలో ప్రభుత్వం వోడిపోవటమూ, ఒకదాని వెంట వొకటి జరగటం గమనిస్తే, ఈ విచిత్ర సంఘటన కొంత పర్యాలోచనకు తావివ్వకపోదు. ఉపాధ్యాయులు వేతనాల విషయమై ఒక్కవోటుతో ప్రభుత్వం వోడిపోయినంత మాత్రాన చర్చిల్ మంత్రివర్గంలో కామన్సు సభ్యులు అవిశ్వాసాన్ని ప్రకటించారని గాసీ, ఇంతటితో చర్చిల్ అధికారానికి స్వస్తి చెప్పవలసిందని గాని మేము భావించడంలేదు. ప్రతికూలపక్ష నాయకుడైన గ్రీన్‌వుడ్గారు 'ఇది అవిశ్వాస ప్రకటన కాద'ని స్పష్టపరిచినప్పటికీ, ఈ నిర్ణయానికి ప్రాముఖ్యత లేకపోలేదు. చర్చిల్ అధికారానికి వచ్చింది మొదలెన్నడు గానీ పార్లమెంటులో పరాజయం పొందలేదు. అందులోనూ, యుద్ధం అత్యంత ప్రధానమైన ఘట్టంలోకి ప్రవేశించబోతున్న ఈ తరుణంలో ప్రభుత్వం పరాజయాన్ని పొందిందంటే, చర్చిల్ విధానంపట్ల సభ్యుల్లో ఎంతటి అసంతృప్తి వ్యాపించిందో తెల్లమవటంలేదా? ఇంతటనైనా చర్చిల్‌మంత్రి నిజబలాన్ని గుర్తించి, 'తాబట్టిన కుందేటికి మూడేకాళ్ళ'ను పట్టుదలను విడిచిపెట్టి, తన వైఖరిని మార్చుకొనవచ్చునా? బ్రిటిషు ప్రభుత్వం ఇంతటనైనా వెండెల్ విల్కీ నుడివినట్టు ఆసియాఖండస్థదేశాల కన్నిటికి అట్లాంటికు చార్టరు వర్తించగలదని ప్రకటించినయెడల, ప్రజాస్వామ్య రక్షణకుగాను భారతజాతి యావత్తూ మిత్రరాజ్యాలకు తోడ్పడటానికి కేవిధమైన ఆటంకమూ వుండదు. ఐతే, చర్చిల్ ఏమంటాడు?

ఇంగ్లాండులో శాశ్వత దేశరక్షణ సలహా సంఘం

చెప్పిన ప్రభువు ప్రకటన

వెస్టమినిస్టరు, మార్చి 28:

యుద్ధానంతరం కనీసం 10 సంవత్సరాలైనా దేశరక్షణ విషయములను గూర్చి సలహా నొసగుచుండుటకు శాశ్వత దేశరక్షణ సంఘ మొకటిగాని లేదా సామ్రాజ్యదేశాలు ఏర్పరుచుకొంటే ఇంపీరియలు కౌన్సిలు గాని స్థాపించుట గలదని చెప్పెల్టు ప్రభువు యీవారం ప్రభువుల సభలో చర్చ సందర్భమున చెప్పిరి. అట్టి సంఘమే యుంటే యుద్ధ దేశరక్షణ విషయములో అప్రమత్తులుగా నుండే స్థితి యుండజాలదని హౌంప్రభువు నుడివెను. బహు శాశ్వతకీర్తియుండునని ప్రిబోర్గి ప్రభువు పలికెను.

(రాయిటరు)

నేషనల్ సేవింగ్సు కమిషనరు నియామకము

భారతశాసన సభలో విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 28:

ఫైనాన్సు డిపార్టుమెంటువారు నేడు భారతశాసనసభలో ప్రతిపాదించిన ఒక డిమాండుపై జరిగిన చర్చలో నేషనల్ సేవింగ్సు కమిషనరు నియామకము విమర్శింపబడెను. టి. టి. కృష్ణమాచారి, అవినాశలింగంచెట్టియారు, సర్ కాశీజయాంగీరు, ప్రొ॥ పి. ఎన్. దేవర్జీ, కైలాస్ బిహారీలాల్, సర్. యామిన్ ఖాను మున్నగువారు మాట్లాడిరి. వీరిలో చాలమంది బలవంతముగా నేషనల్ సేవింగ్సుపనూర్లు చేయుచున్నందుకు అసమ్మతి తెలిపిరి. కమిషనరు విధులేవో స్పష్టముగా తెలిసికొనగోరిరి.

= ఆర్థికసభ్యుని ప్రత్యుత్తరము

ఆర్థికశాఖ సభ్యుడిట్లు చెప్పెను:—

అదనపు కొనుగోలుశక్తి నాకర్షించుటకును ఇన్‌ఫ్లేషనును ప్రతిఘటించుటకును నేషనల్ సేవింగ్సు ఉద్యమము అవసరము దేశహితాభిలాషులనువారు ఐచ్ఛికముగా చేసిన ప్రయత్నములవల్ల వసూళ్లు కొంతవరకు జయప్రదముగా జరిగెను. ఐనప్పటికీ యీ ఉద్యమమును అభివృద్ధిచేయుటకెంతేని అవకాశము కలదు. కనుక యితర దేశములందువలె జీతములిచ్చి అధికారులను నియమించి యీ ఉద్యమమును వ్యవహారచరణలో నడుపుటవసరము.

కమిషనరు విధులను గూర్చి ప్రస్తావించుచు, తాను రాష్ట్రములయందును సంస్థానములందును సంచారము గావించి, అధికారులతోను అనధికారులతోను సంప్రదించి ఉద్యమమును కొనసాగించు అత్యుత్తమ పద్ధతులను సూచించియుండెనని ఆర్థిక శాఖ సభ్యుడు చెప్పెను. గ్రాంటు అంగీకరింపబడెను.

బాగ్గుతోనడుచు మోటారులు

సాధ్యమైనంతవరకు మోటారుబండ్లను బొగ్గుతో నడుచు మోటార్లుగా మార్చుటయే ప్రభుత్వ విధానమని యుద్ధరవాణాశాఖవారు ప్రతిపాదించిన డిమాండుపై జరిగిన చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ ఎడ్వర్డు బెంథాలుగారు చెప్పిరి.

ఆహారసమస్య విషయమై ప్రతివారము నివేదిక లుడడేయు సూచనను తాను విచారించునని ఆహారశాఖవారి డిమాండుపై జరిగిన చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ జ్వాలాప్రసాదుగారు చెప్పిరి.

రెండు డిమాండ్లు ఆమోదింపబడెను.

ఆహ్వానపత్రాల నియమం

ఢిల్లీ, మార్చి 28:

రెండుమడతలుగా అచ్చువేసి ఒక కవరులో పెట్టవలసిన ఆహ్వానపత్రాలు ఆర్థిక లేఖలు, అచ్చువేయుటకు పూర్తిగ నిషేధించుటకు ప్రభుత్వంవారు నిర్ణయించిరి ఒకవైపు 54 చదరపు అంగుళములకు మించిన ఆహ్వానపత్రాలు కవరులో పెట్ట నవసరం లేనిని మడత పెట్టదగినవి అచ్చువేసుకోవచ్చును. మడతపెట్టని కార్డులు 12 చ॥ అం॥ లకు మించియుండరాదు.

1944 జనవరి 22 తేదీకి ముందర తయారయిన ఆహ్వానపత్రాలకు నిషేధము కార్డులకు యీ నియమం వర్తించదు.

జైలువార్డరు, సెక్యూరిటీ ఖైదీల మరణము

బెంగాలు అసెంబ్లీలో ప్రశ్నోత్తరములు

కలకత్తా, మార్చి 28:

ఇటీవల బర్హంపూరు స్పెషల్ జెయిలులో ఒక జెయిలువార్డరు, క్రిమినల్ సెక్యూరిటీఖైదీ మరణమువాతబడిరి. ఈ మరణములకు సంబంధించిన కేసులు యిప్పుడు కోర్టువారి విచారణ క్రింద నున్నవి ఈ కారణముచేత సెక్యూరిటీఖైదీ మరణమునకు కారణభూతమైన సంఘటనలను గూర్చి ప్రస్తుతము యేమియూ చెప్పజాలను అని ఒక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు హోంశాఖ మెంబరుగారు కార్యదర్శి ఖాన్‌బహద్దూర్ మస్కూదాలీగారు చెప్పిరి. అ. ప్రె.

బెంగాల్ సెక్యూరిటీ ఖైదీలు

కలకత్తా, మార్చి 28:

బెంగాల్ రాజకీయ సెక్యూరిటీ ఖైదీలు జబ్బుగాఉన్న తమ బంధువులను చూచుటకు బెంగాల్ ప్రభుత్వమువారు సరుపాయములు నిచ్చుటకు నిశ్చయించిరని తెలియుచున్నది. యు. ప్రె.

వడగళ్లవాన

సూరత్, మార్చి 28:

ఈ వారం మొదట్లో సుజారాత్‌లో చాలా చోట్ల కుంభవృష్టి కురిసినందున కొన్ని ప్రాంతాల్లో పండగట్లు నూరాగా పడ్డవి. ఇది ప్రతిపంటకు నూనిడికాయలకు నష్టం అనుకుంటున్నారు. అ. ప్రె.

దొంగనిల్వలు వ్యాపారుల లైసెన్సులు

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28:

దొంగ నిల్వల, అధికలాభాల ఆర్డినెన్సును విరోధించిన వ్యాపారుల దిగుమతిపైసెన్సులను నిరాకరించడానికి ప్రభుత్వం తన దీయదని ఇండియా గవర్నమెంటు వ్యాపారస్థులకు ఒక ప్రకటనద్వారా తెలియజేస్తున్నది. సాధారణ వాణిజ్య మార్గాలనుండి సప్లయిలను వర్తకులు తిప్పించరాదు. యుద్ధానికి ముందుకంటె ఎక్కువ లాభాలను సంపాదించాలనికి యత్నించారాదు. ఒక్కమాటలో, ఆర్డినెన్సు ఉద్దేశములను భంగపరచేరీతిన వ్యాపారులు వర్తించరాదు.

నైరృతి పసిఫిక్‌లో విధ్వంసక చర్యలు

శత్రుస్థావరాలపై దాడులు

లండన్, మార్చి 29:—

నైరృతిపసిఫిక్‌లో శత్రుస్థావరాలపై విశేషించి మిత్రవిమానదాడులు జరిగిన విషయ జనరల్ మెకార్థర్ కార్యాలయం ప్రకటిస్తున్నది. శత్రు రేవుస్థలాలపైజరిగిన దాడులవల్ల, న్యూగినీలో ఒక శత్రు వాణిజ్య శాఖమంటల పాలైనది; మరికొన్ని శత్రునావలు ధ్వంసమైనవి.

పెసిఫిక్‌లో ఆశ్రయములు

వాషింగటన్, మార్చి 29.

పసిఫిక్‌లో ముందుగా నౌకాశ్రయముల నిర్మాణమునకు 1019 మిలియన్లు డాలర్లు ఖర్చును ఆమోదించవలసినదని నౌకాశాఖవారి కోరికను అమెరికా శాసనసభవారు ఆమోదించి సెనేటు అంగీకారమునకు పంపిరి. రాయిటర్.

ఇండియాకు ఈరాన్ వెండి

టెహరాన్, మార్చి 28.

500 టన్నుల వెండి (దాదాపు 1 కోటి 60 లక్షల డాలర్లు) ఈరాన్ నేషనల్ బ్యాంకుద్వారా ఇండియా గవర్నమెంటుకు విక్రయించడమైనది. దానిని ఇండియా గవర్నమెంటు ప్రతినిధులు ఇండియాకు పంపించారు.

'శత్రువుకు ఉపకరించే పంక్తులు' వ్రాసిన నేరం

కలకత్తాకోర్టులో ఒకకేసు

కలకత్తా, మార్చి 28:

"శత్రువుకు ఉపకరించే వర్తమానం" గల రెండు పంక్తులను ఒకలేఖలో వ్రాసినందుకు యుద్ధకృష్ణయ్యర్ అనే ఆయనకు చీఫ్‌ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కోర్టులో 50 రూపాయలజరిమానా విధించారు. జుల్మానా కట్టకపోతే ఒకనెల జైలుశిక్షను అనుభవించవలెను.

ఇటువంటి ఉత్తరాలు వ్రాసేవారు కొందరుకొందరు చేసే అల్లరిగానం అయ్యర్‌గారి లేఖలో లేనందున, అద్దానియి తేలికగా విడిచిపెట్టదగినవని మేజిస్ట్రేట్ ప్రకటించెను.

బెంగాల్‌కు రక్షణసంఘం

కలకత్తా, మార్చి 29.—

మధ్యప్రాచ్యంలోని రక్షణ సంఘం మాదిరే బెంగాల్‌కూ ఒక ప్రత్యేక రక్షణ సంఘమును బెంగాల్ గవర్నర్‌గారు ఏర్పాటు చేసినారు. ఇందులో బెంగాల్ గవర్నరు, తూర్పు సేనానాయకుడు, బెంగాల్ ప్రధాని సభ్యులుగా వుంటారు.

ఆర్థిక బిల్లు తృణీకరణపై సర్ విజయా అభిప్రాయం

బొంబాయి, మార్చి 29:

ఆర్థిక బిల్లు తృణీకరణ ప్రభుత్వవిధానమును దేశము ఆమోదించుటలేదని తెలుపుచున్నది. పేదలు ప్రభుత్వశాసనసభా నిర్ణయమును త్రోసిపుచ్చిన పక్షాన విలో పూర్వమున్న వారి పద్ధతినే అవలంబించకూడదు. ఆయనకు ప్రజాసిద్ధాంతముమీద ఏమాత్రం గౌరవమున్నప్పటికీ శాసనసభా నిర్ణయమును గౌరవింపవలసినది. అలాకానట్లయితే తిరిగి ఎన్నికలనైనా పెట్టవలసి వున్నది. అని సర్ విజయాగారు చెప్పుచున్నారు. అ. ప్రె.

మునిసిపాలిటీ ఎలక్షన్లు

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వనిర్ణయం

టోక్యో, మార్చి 29.

సంయుక్తరాష్ట్రములో సూపర్‌వీజు చేసిన 10 మునిసిపాలిటీలకు తప్ప, మిగతా వాటన్నిటికి, డిసెంబరు 1, 10 వ తేదీలలో ఎన్నికలు జరుగుటకు ఆరాష్ట్ర ప్రభుత్వమువారు నిర్ణయించిరని తెలియుచున్నది. వైనిటాల్, మున్సూరీ మునిసిపాలిటీలకు ఎన్నికలు జరుగవు. 11-M జనాభా కల్గిన లక్షలు అనుసరించి రాష్ట్ర గవర్నరు ఈ మునిసిపాలిటీలలో ఉన్న ఆస్తిని బట్టి జనాభా 38 శాతంలని నిర్ణయించెను. యు. ప్రె.

30 శత్రువిమానాలు పడుట

ఢిల్లీ, మార్చి 29.

27 వ తేదీన ఉత్తర బర్మాలో జరిగిన విమానయుద్ధమునందు 24 శత్రువిమానాలు నాశనమయినట్లు మిత్రకేంద్ర ప్రకటన తెల్పుచున్నది. ఇదికాక బహుశః ఇంకా 6 నాశనమయి అనేకం చెడినవి. ఆరోజే మిత్రవిమానాలకు అడ్డంవచ్చిన శత్రువిమానాలలో మరి నాల్గు నాశనం చేయబడి 3 చెడగొట్టబడినవి.

చిన్నకొండలందు 28 వ తేదీన రెండు శత్రువిమానాలు పడగొట్టబడినవి. రెండురోజులు మిత్రం 30 27 వ తేదీన కాలిలకు ప్రాంతములందు రైలుమార్గాలను అరకాన్, కలదాన్, మయ్యూ ప్రాంతాలందు శత్రుశిబిరాలపైని మిత్రవిమానాలు 750 సార్లు ఎగిరి డైవుబాంబులచే చాల నష్టపరచినవి. చుమరటాంగులు ఒకట్రేసుగు చెడినవి. 8 విమానాలు తిరిగిరాలేదు.

టకిమ - ఇంఫాలు రోడు ఉత్తరభాగమున తెగగొట్టుటకు జపానువారు ప్రయత్నించుచున్నారు. టాము - ఏలేలు రోడు దక్షిణమున మిత్రసేనల ఆధీనంలోనే ఉంది. ఉత్తరభాగమున శత్రువులేర్పరచిన అడ్డంకి యింకను తొలగింపవలసివుంది.

ఎగుడుదిగుడు ప్రాంతాన జపాను బత్తిడి యింకను ఉంది. మనసేనలు క్రొత్తస్థానాలను మార్చినవి.

ఇంఫాలునకు ఈశాన్యంగా 50 మైళ్ల దూరంలో కొండల ప్రాంతాల శత్రువు గలడు.

ఉత్తర బర్మాలో కాంగ్లాహాకానికి దక్షిణంగా, రోడుకి దూరంగా నున్న ఒక కొండపైనున్న జపానుసేనలకు చీనా సేనలు మూడువైపులనుండి ముట్టడించినవి. అ. ప్రె.

జర్మనీపై దాడులు

అమెరికన్ విమాన దళాధిపతి ప్రసంగం

లండన్, మార్చి 29:

2100 జర్మన్ విమానాలు గత ఎనిమిది వారముల దాడులలో నాశనమైనవని అమెరికన్ విమానదళాధిపతి మాటిల్ రేడియో ప్రసంగంలో ప్రకటించెను. దాడులలో 1,70,000 అమెరికను వైమానికులు పాల్గొనిరి. (1) ఆక్రమిత రాజ్యాలలోని లక్ష్యాలపై, (2) ఫ్రిబరరినుంచి 6,000 టన్నుల బాంబులు విసరబడినవి. 16 జర్మన్ విమాన కర్మాగారములు మిత్రవిమానముల అగ్నికర్షణకు నిరంతరం గురయినవి. అని పనిమానివేసి అయినా వుండవలెను లేదా వాటిలో విమానములు ఉత్పత్తి బహుకొద్దిపాటిదిగా వుంటుందని మాటిల్ ప్రకటించెను.

లండను, మార్చి 29:

500 మిత్రరాజ్య విమానాలు నిన్న ఫ్రాన్సులోని శత్రుస్థానములపై దాడులు జరిపినవి. సంఘర్షణలో 38 జర్మనీ విమానాలు కూలినవి.

జిన్నా - సర్. చోతురామ్ సంభాషణలు

లాహోరు, మార్చి 28:

పంజాబు ప్రీమియర్ మంత్రి సర్ చోతురామ్‌గారు నేటిరాత్రి మూడు గంటలసేపు జిన్నాగారితో సంభాషించిరి. పంజాబు ఎసెంబ్లీయందలి విభిన్నపక్షముల బలాబలములను గూర్చియు, జిన్నా-సికందరు ఒడంబడికకు సవరణలు యిచ్చిన పక్షాన్ని గవర్నరు ఈ మునిసిపాలిటీలలో ఉన్న ఆస్తిని బట్టి జనాభా 38 శాతంలని నిర్ణయించెను. యు. ప్రె.

కస్సినో రంగం: చర్చిల్ ఆశాభంగం

కామన్సులో ప్రశ్నోత్తరాలు

లండను, మార్చి 28:

కస్సినోరంగం విషయమై ప్రశ్నలకు సమాధానమిస్తూ చర్చిల్ కామన్సులో ఇట్లనెను: "కస్సినోలో, ఇతర ఇటలీ రంగములలో మిత్రబలపురోగమనం వేగంగా వుండలేదని నాకు కలిగిన ఆశాభంగాన్ని నేను దాచివుంచలేదు. ఈ ముక్క మీకు చాల సంతృప్తిని కలిగిస్తుం దనుకుంటాను." (నవ్వు)

ఇంతకుమించి గనక తాను ఏమైనా చెబితే అది శత్రువుకు లాభకరమని చర్చిల్ చెప్పెను.

పాలస్తీనా సమస్య

రూజువెల్టు అభిప్రాయం:
సెనెటర్ల ఆగ్రహం

వాషింగటను, మార్చి 28:

పాలస్తీనాలోకి శరణార్థులను పంపే విషయం మిలిటరీ కారణాలవలన ఇప్పుడు చర్చింపదగదని నేడు రూజువెల్టు ప్రకటించెను.

అమెరికా ప్రభుత్వం పాలస్తీనాకై బ్రిటను ప్రకటనను అంగీకరించకపోయె, పాలస్తీనాలోకి వలస నిషేధం తొలగించవలెనని అమెరికా శాసనసభలో చర్చించరాదని అమెరికా మిలిటరీ అధికార్లు అంటూవుండిరి. మరి ఈ సైద్ధాంతం ఏ విధంగా సమర్థనీయం? అనేమాటకు రూజువెల్టు పత్రికా ప్రతినిధులతో ఇట్లనెను: "మిలిటరీ వ్యవహారాలు వేరు, సివిల్ (సాధారణ పరిపాలన) వ్యవహారాలు వేరు. ఇవి రెండు వేర్వేరుగా వుండడం చాల ముఖ్యం."

సెనెట్ సభలో పాలస్తీనాపై బ్రిటిషు ప్రకటనను ఖండిస్తూ ఎల్విన్ జాన్‌సన్ యిట్లనెను: "బ్రిటను ఆప్రకటనను ఉపసంహరించుకోవలెను. లేనిచో రాబోవు శనివారం బ్రిటిషు ప్రభుత్వచరిత్రలో మహాకళంకభూయిష్టమైన దినంగా పరిగణించబడుతుంది."

శనివారం నాటికి (మార్చి 31) పాలస్తీనాలోకి వలసవెళ్లడం ఆగిపోతుంది.

జాన్‌సన్ గాక మరిద్దరు సెనెటర్లు బ్రిటిషుపాలసీని తీవ్రంగా ఖండించిరి.

18 డిటెన్యూల విడుదల

మదరాసు, మార్చి 28:

మదరాసు ప్రభుత్వంవారు మార్చి 20 తేదీ తరువాత 18 గురు డిటెన్యూలను విడుదలచేసిరి. వారిలో సోమి శేషయ్య, ఎం. సి. రామమూర్తి, డా॥ పి. తిరుమలరావు, వ. దామోదరరావు, ఆర్. వెంకటరామను, వి. సుందరబాబు, గోపాలాచారి, కె. ఎస్. కృష్ణమూర్తి, కె. సి. నాగిరెడ్డి, వి. రామారావుగార్లు గలరు.

కలక్టరుల మార్పు

టి. భాస్కరరావుగారు ఐ. సి. ఎస్ గుంటూరు కలక్టరు ఏప్రిలు 21 నుండి 2 నెలలు సెలవుపై వెళ్లుచున్నారు. జాయింటు కలక్టరు రా. బ., ఆర్. సి. రక్షితగారు నియమింపబడిరి. రా. బ, టి. ఎస్. రాజుగారు స్పెషలు మేజిస్ట్రేటుపని పూర్తికాగానే ప. గోదావరిజిల్లా కలక్టరుగ నియమింపబడిరి.

కె. ఆర్. నాయుడుగారు ఐ. సి. యస్. సి. ఎస్. విలియమ్సుగారి సెలవులో ఆయన స్థానమున కార్యదర్శిగా నియమింపబడిరి.

బి. ఎస్. రాజు స్వామి శాస్త్రిగారు, స్పెషలు ట్రైను అడ్వైజరుకి యింకో నెల సెలవొసంగబడెను.

టి. ఐ. సి. మాగారు, ఫుడ్ ఇంజరీకు పంపుటకు ముందు 4 నెలలు సెలవొసంగబడిరి.

రాష్ట్రంలో ఆహారసమస్య

జిల్లాలలో అధికారుల ప్రయత్నాలు

కృష్ణాజిల్లాలో రేషనింగు

కృష్ణాజిల్లా మునిసిపాలిటీలందు ఆనగా బందరు, గుడివాడ, బెజవాడపట్టణములందు బియ్యమునకు రేషనింగు ఏప్రిలు 15 నుండి అమలు జరుపుతారని రూఢిగా తెలియుచున్నది. కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాలకు కలిపి మణుగ్గ మొదలియారు జిల్లారేషనింగు అధికారిగా ఉద్యోగింపబడిరి. వీరిచూపీపు బెజవాడ అరండలు సత్రములో యేర్పాటు చేయబడింది. ఈ అధికారి అజమాయిషీ క్రింద పాలకొల్లు, యేలూరు, బెజవాడ, గుడివాడ, బందరు మునిసిపాలిటీలలో రేషనింగు అమలులో కి వస్తుంది. బెజవాడ పట్టణమున కిద్దరు రేషనింగు సర్కిలాఫీసరులను యేర్పాటు చేసారు. వారిని డిప్యూటీ తహసీల్దారు గ్రేడు. బెజవాడ చుట్టుపక్కలనున్న గ్రామములు మాచవరం, పడమట, మెగలరాజపురం కూడా బెజవాడ రేషనింగు సరిహద్దులలో చేర్చారు. సర్కిలాఫీసరులు వారి సిబ్బందితో అతిచురుకుగా యింట్ల లెక్కలు, జనాభా లెక్కలు తయారు చేస్తున్నారు. ఈ లెక్కలు తయారుకావడానికి యెక్కువ వ్యవధికావలిసుంటుంది. కాబట్టి ఏప్రిలు నెల 15 వ తేదీకి రాదని తలుస్తున్నారు. మే 1 వ తేదీనుండి రేషనింగు రావచ్చునని తలుస్తున్నారు.

బెజవాడ

బెజవాడలో రేషనింగు ఏప్రియల్ 15 నుండి అమలులోనికి వచ్చునని తెలియుచున్నది. ఈ జిల్లాకు కట్టెలకు కంట్రోలు రేటు ఏర్పరిచిరి. తదాది అడితీలలో కట్టెలు బొగ్గుల బస్తాలు అయిపోయి ప్రజలకు కట్టెలు దొరకక చాలా ఇబ్బంది పడుచున్నారు. ప్రభుత్వం తగినచర్య తీసుకుని కట్టెలు సప్లయి చేయించని ఎడల ప్రజలు చాలా అవస్థలు పడవలసి వచ్చును.

పశ్చిమగోదావరి జిల్లా

ఈ జిల్లాలో మ్యునిసిపల్ పట్టణములైన ఏలూరు, పాలకొల్లు పురములలో రేషనింగు ఏప్రిలు 15వ తేదీనుండి అమలులోనికి వచ్చునని తెలియుచున్నది. ఏలూరులో ప్రారంభమైన పిమ్మట, జిల్లాలో ముఖ్య పంచాయితీలలో గూడ ఈ పద్ధతిని విస్తృతము చేసెదరని గూడ తెలియుచున్నది.

నర్సరావుపేట

ఈపట్టణమున బియ్యము రేషనింగు ఏప్రియలు 15 వ తేదీనుండియు ప్రారంభించుటకు తగు ఏర్పాట్లు జరుపుచున్నవి. గుంటూరు తాలూకా ఆఫీసు హౌజ్ యందు కాంటోటు శ్రీ రామిశెట్టి మస్థానయ్యనాయుడుగారు ఇచ్చట రేషనింగు ఆఫీసరుగా నియమింపబడి, యీ పట్టణమున యీ వారములో యింతవరకు రెండు బహిరంగసభలు జరిపి రేషనింగువలన ప్రజలకు ధాన్యము చౌకగాను, కంట్రోలు ధరకు యెల్లప్పుడు దొరకగలదనియు మొదలగు విషయములను తెలిపిరి.

తెనాలిలో ఏప్రిల్ 15 వ తేదీనుండి ప్రారంభము

తెనాలిలో ఏప్రిల్ 15 వ తేదీనుండి బియ్యం రేషనింగు ప్రారంభించెదరు. రేషనింగు ఆఫీసరుగారు జనాబ్ మహమ్మద్ హుసేన్ బి. ఎ. గారు మునిసిపల్ పాఠశాలా ఉపాధ్యాయుల ద్వారా యిళ్లవరుసప్రకారం అన్ని వార్డులలోను జనాభా లెక్కలు తీయుచున్నారు. మనిషికి పూ 1 కి 40 తులముల బియ్యం యిచ్చునట్లు నిర్ణయింపబడినది.

నెల్లూరు

నెల్లూరులో రేషనింగు పెట్టుటకుగాను గవర్నమెంటు ఉద్యోగులు ఇంటింటికివచ్చి లెక్కలు తయారు చేస్తున్నారు. రేషనింగు ఆఫీసు మంగళగూరువారి వీధిలో పెట్టినారు.

మార్కాపురంలో ధాన్యం ఇబ్బంది

బియ్యం తప్ప ఇతర మెట్టధాన్యము లేవియు ఇచట లభించుటలేదు. బియ్యం అయినా సరిగా దొరకుటలేదు. జొన్న, సజ్జ, రాగులు మొదలైన ధాన్యం కూడా లభించితే గాని ప్రజల ఆహారసమస్య సంతృప్తికరంగా పరిష్కారంకాదు.

వేమన జయంతి పండుగ వార్షికోత్సవము

మార్చి 27: తెనాలి తాలూకా మోరుకూరు గ్రామంలో 25 వ తేదీన విజ్ఞానమితి వారి యాజమాన్యమున డి. కోటయ్యరావు రెడ్డిగారి అధ్యక్షతను శ్రీ వేమన జయంతి పండుగ వార్షికోత్సవము జయప్రదముగా జరిగినది. శ్రీ జగద్గురు బ్రహ్మానందగిరి స్వామిగారు సభా ప్రారంభము గావించిరి.

పుల్లెల రత్తయ్యగారి అరెస్టు

గుంటూరుజిల్లా రైతునాయకులు

ఇడుపులపాడు, మార్చి 26:

గుంటూరుజిల్లా రైతునాయకులు పుల్లెల రత్తయ్యగారిని పర్చూరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారు వారి సిబ్బందితో వచ్చి, నేడుదయం ఇచట అరెస్టు చేసిరి.

వీరిపై అరెస్టువారంటు 18 సూత్రములుగా యుండెను. అప్పట్నుంచీ వీరు కన్పించకుండా తిరుగుచున్నారు.

ఈరాన్ విజ్ఞాన రాయబారవర్గము

హైదరాబాద్ పత్రికా విలేఖరులతో గోష్ఠి

హైదరాబాదు (దక్కన్), మార్చి 26:

పారశీక విజ్ఞాన రాయబారవర్గము కలుసుకొనుటకు శనివారం పగలు 3 గంటలకు స్థానిక పత్రికా సంపాదకులు విలేఖరులు సమావేశముగావింపబడిరి. వివిధప్రశ్నలకు సమాధానముగా, రాయబారవర్గనాయకుడు ఈరానులో 4 వ తరగతి చివరవరకు బాలబాలికలకు కలిపి విద్యచెప్పుచున్నదనియు, మిడిల్ స్కూలు అభ్యుదయకు పారశీకభాష తప్ప విదేశభాష ఏతయు విద్యార్థులకు లేదనియు అక్కడనుండి - ఫ్రెంచి మున్నగు విదేశభాషలలో ఏదైనయొక దానిని విద్యార్థి తీసికొనవచ్చునని యు, ఎక్కువమంది ఫ్రెంచి భాషను చదువుచుండెదురనియు, గత రెండు సంవత్సరములనుండి ఇంగ్లీషుభాషను కూడ కొంతమంది విద్యార్థులు తీసికొనుచున్నారనియు ఇరవదివేండ్లు దాటిన వారి కందరకును ఓటింగుహక్కు గలదనియు, రాజ్యాంగవిధానము ప్రకారము రెండు శాసనసభ లుండవలసి యున్నను రెండవది యను సెనేటు ఇంతవరకు ఏర్పడనే లేదనియు, అధునిక పారశీక కవులు బుల్ బుల్ మున్నగు పురాతన విషయములనే పట్టుకొని కూర్చుండక యీనాడు దేశమును కలవరపరచుచున్న విషయములు గురించి వ్రాయుచున్నారనియు, పత్రికలు యిప్పుడిప్పుడే తలలెత్తుచున్నవనియు, పారశీకవిశ్వవిద్యాలయములో భూరలీయ భాషాలేవియు నేర్పబడుచుండుట లేదనియు యుద్ధమునకు పూర్వము భారతీయులు అందు ముఖ్యముగా హైదరాబాదువారు ఈరానునకు వెళ్లుచుండెడివారనియు యిప్పుడు ఎవ్వరును వచ్చుటలేదనియు, పాలిత భారతదేశములు ఒకదాని విశ్వవిద్యాలయముల రెండవది గుర్తించి విద్యార్థుల ప్రాధేయపరులు యిచ్చి పుచ్చుకొనుచు నైతిక సంబంధము నెక్కువ చేసుకొన వలసియు తెల్పిరి.

ఉగాది సమావేశము

బాపట్ల వేమన ఆంధ్ర గ్రంథాలయమునందు శ్రీ దాసు త్రివిక్రమరావుగారి అధ్యక్షతక్రింద ఉగాదిసమావేశము జరిగినది. సుప్రసిద్ధులగు శ్రీ అడవి బాపిరాజుగారు వేమన కవినినిగురించి ఉపన్యసించిరి. వారు వేమన యావదాంధ్రదేశమునకు సంబంధించిన వాడనియు ఒక ప్రాంతమువాడు కానరాదనియు ఇప్పటికి మూడువందల సంవత్సరములకు పూర్వము జీవించి యున్నట్లు ఒప్పుకొనవచ్చునని యు, మహాకవులలో మహాకవియనియు సామెతలు లోకోక్తులు, నుడికారము నన్నయ తిక్కనాదిమహాకవుల ప్రతిభ ఆతని కవిత్వములో కనపించుచున్నదనియు ఎంతో కటువుగా విషయమైనను వినువారికి బాధ కలిగించకుండ హృదయంగమముగ చెప్పగల నేర్పుగలదనియు, తన్ను తానే సంబోధించుకొన్న మహాకవి యనియు చెప్పిరి.

శ్రీ ఖానవెల్లి లక్ష్మీరంజనముగారు ఉగాదిగురించి పద్యముల చదివిరి. శ్రీరంగారి గానముతోను కార్యదర్శి కృతజ్ఞతాభివందనములతోను సభ ముగిసినది.

శ్రీరామభక్తి సమాజము

నాంపల్లి శ్రీరామభక్తిసమాజము పక్షమున శ్రీరామనవమి మహోత్సవములు నిన్నటినుండి ప్రారంభమైనవి.

లిటరుజబ్బు చికిత్స విషయమై పరిశోధన

బెంగుళూరు, మార్చి 25:

పిల్లల కడుపులో బల్లక్లీను వ్యాధులకు నయమైన చికిత్స తెలిసికోటానికి బెంగుళూరు సయిన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో పరిశోధనలు జరుగుచున్నవి. పిల్లలకు ఆహారము జీర్ణమయ్యే ద్రవములు ఎక్కువగల బలపరచే సన్నము తక్కువైన అట్టి పిల్లలకు లేదా వ్యాధి పట్టుకున్నదని పరిశోధకులు తెలుపుచున్నారు. తక్కువగా నుండే జీర్ణసాధన ద్రవమును సన్నగున ఎక్కువచేసి లిటరుజబ్బులను కదుర్చుటకు యీ సంస్థ ప్రయత్నిస్తున్నది. ఈ చికిత్స నిదానం ఫలప్రదంగానే యున్నదని తెలుస్తున్నది. అ. ప్రె.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

ధర్మవరం

మార్చి 24 వ తేదీ మధ్యాహ్నం 12 ప్రాంతమున ఒక స్త్రీయువతి భావిలో బడి మరణించెను.

మార్కాపురం

శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామివారి దేవాలయమున 17 నుండి 24 వరకు నామసప్తాహము నగరసంకీర్తన సంప్రదాయాల యాజమాన్యమున జయప్రదంగా జరిగింది.

తిమ్మాపురం

కల్యాణదుర్గం తాలూకా తిమ్మాపురం గ్రామ సేవామందిర ప్రారంభోత్సవం మార్చి 23 వ తేదీ జరుపబడెను. తక్కర్ బాపా ఇచ్చిన 20-0 రూపాయలతో ఇచట బాలికోత్పత్తి కేంద్రము నెలకొల్పుటకు తీర్మానించబడెను.

బళ్లారి

స్థానిక సంగీత ప్రచారక సంఘం యాజమాన్యమున ఇన్‌కంటాక్సు ఆఫీసరు నానాభాయిగారు 17 నుండి 24 వరకూ భగవద్గీతనుగురించి యుపన్యాసముల నిచ్చుచుండిరి.

గుంటూరు

స్థానిక అన్నదానసమాజ వార్షికోత్సవం 25 వ తేదీన కలెక్టరు భాస్కరరావు నాయుడుగారి అధ్యక్షతను జరిగింది.

హిందూ కళాశాలా భవనంలో, నగర యువజన సంఘం స్థాపించుటకు స్థానికయువకులు 23 తే సమావేశమైరి. కె. వి. గోపాలస్వామిగారు సంఘాధ్యక్షులుగా ఎన్నుకోబడిరి.

గూడూరు

అఖిలభారతీయ సేవాదళ వార్షిక సమావేశము మార్చి 21 న జరిగింది. కట్టేటి వీరకుబ్రహ్మణ్యంగారిని అధ్యక్షులుగాను, ఏలూరి వెంకటశేషయ్యగార్ని కార్యదర్శిగాను ఎన్నుకొనిరి.

పెదకల్లేపల్లి

పిన్నకోట ఉదయభాస్కరరాజుపంతులుగారి యధ్యక్షతను జరిగిన బహిరంగసభలో నటశేఖరులు చల్లా లక్ష్మీకాంతంగారికి 116 రూపాయల విలువగల రత్నపాత్ర బహుకరింపబడినది.

భద్రాచలం

శ్రీరామనవమి సందర్భమున భద్రాచలం వెళ్లుయాత్రికులకు గోదావరిని జాగ్రతపడిన 31 మైళ్ల దినవునను సౌకర్యం కలదనీ, భద్రాచలంలోను స్టేషనుకు రైలుప్రయాణం చాల మితముగా నుండునని, కూనవరం నుండి బస్సుమీద ప్రయాణం ఉండదనీ కలరా నివారణ టీకాలు వేయించుకోవలసిందనీ తూర్పు గోదావరిజిల్లా ఎజన్సీ లోకల్ బోర్డు అధ్యక్షులు వ్రాస్తున్నారు.

సీతారాంపురం

వాసుదేవరపట్నం గ్రామంలో, మునుకోల లింగన్నాయుడుగారి గృహములను వేలంలో జొబ్బలి ఎస్టేటువారు కొన్నారు. ఎస్టేటువారు గృహమును స్వాధీనపరచుకొనుటకు వచ్చగా అటకాయించెనను నేరం క్రింద లింగన్నాయుడుగారిని అరెస్టు చేసినారు.

అన్నవరపేట

మార్చి 24 వ తేదీన పిడుగుపడి ఒక మేకగొడ కొంతదెబ్బతిన్నది. జనసష్టం ఏమీలేదు.

బందరు

ఆంధ్రజాతీయ కళాశాలవారి కర్మాగారమును మునిసిపాలిటి తాత్కాలికంగా కొప్పగింతపెట్టి విషయమును కళాశాలవారు రద్దుగా పరిగించేదనీ ప్రస్తుతపు అద్దెగడువు పూర్తి కాగానే తిరిగి కళాశాల కమిటీవారు పుచ్చుకుందురని తెలియుచున్నది.

రాజమహేంద్రవరం

గిడుగు పంతులవారు నిన్నకోట పేకట కర్మకర్మగారికి హిందుసమాజములో మార్చి 24 వ తేదీన సన్మాన మొనంగబడెను. వారఘంట లక్ష్మీనరసింహంగారు అధ్యక్షత వహించారు.

గోదావరి పుష్కర సందర్భమున నిన్నటి సభలో కళామందిర శంకుస్థాపన ఉత్సవమును డాక్టర్ కె. విశ్వనాథన్‌గారు మార్చి 24 న జరిపిరి. సభకు శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు అధ్యక్షత వహించిరి.

తాడేపల్లిగూడెం

తహసీల్దారు పి. తిరుపతిరాయుడుగారి యధ్యక్షతను తాలూకాకచేరిలో జరిగిన తాలూకా గ్రామాధికారుల సభలో సామదాయికముగ ధనము నిలువచేయుటవలన ప్రజలకు కలుగు లాభములను వివరించిరి.

తుని

కొరాపుట్ ఎస్టేటునందు ఇర్కపల్లి వచ్చు కట్టెల మాపులపై ఇదివరలో వున్న అధికారమును ఎస్టేటువారికిచ్చుట రెండవసారి పెంచిరి. అందేకాక మాపులధర విపరీతముగ పెంచివేయుచున్నది. అందువలన సామాన్య ప్రజ కట్టెలకొరకు బెక్కువగా ఇబ్బందిపడుచున్నారు.

కుంచినపల్లి

హరిజనవాడలో బావులు 60 గృహములు గలవు. త్రాగునీరు అయిదు. 120 కుటుంబాలవారు నివసించుచుండా ఉన్నారు.

ధాన్యం స్వాధీనం

మదనపల్లి తహసీల్దారు చర్య

(స్వకీయవిలేఖరి)

మార్చి 29: తహసీల్దారు వి. కృష్ణస్వామిగారు గల్లప్పనాయుడు, పంచరత్నమిల్లులను హఠాత్తుగా శోధించి 93 బస్తాల ధాన్యం, 121 బస్తాలబియ్యం స్వాధీనపరచుకొని స్థానిక సహకారస్టోర్సుకు విక్రయ నిమిత్తం ఇచ్చివేసినారు. ధాన్యం పరిస్థితి ఇంకా నిర్ణయించలేదు.

సర్ విజయాగారి కార్యక్రమం

ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ గా. హనుమంతరావుగారు ఇటులు వ్రాయుచున్నారు:—ఆంధ్ర మహాసభ అధ్యక్షులు సర్ విజయరాగారు కాకినాడ 5 వ తేదీన బయలుదేరి 7 వ తేదీని వాల్తేరు చేరుదురు. నాడే బయలుదేరి నాటి అర్ధరాత్రికి రాజమండ్రి చేరుదురు. 8 వ తేదీ మధ్యాహ్నమువరకు రాజమండ్రిలోనుందురు. అచ్చటనుండి బయలుదేరి ఆ సాయంకాలమునకు గుంటూరు చేరుదురు. 9 వ తేదీ ఉదయము 8-30 గంటలకు ఆంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశమును, ఒంటి గంటకు స్థాయిసంఘ సమావేశమును జరుగును. నాటి సాయంకాలము గుంటూరులో బహిరంగ సభ జరుగును. నాటిరాత్రి బయలుదేరి కలకత్తా మెయిల్లులో 10 వ తేదీ ఉదయమునకు మదరాసు చేరుదురు. 12 వ తేదీనగరకు మద్రాసులో నుందురు.

కీ॥ శే॥ రామదాసు పంతులు

బందగు పురుషాలక్ష్మీనరసింహంగారు మార్చి 21 వ తేదీన రమణయ్యనాయుడుగారి అధ్యక్షతను సమావేశమై సానుభూతి తీర్మానము గావించెను.

కల్యాణి ఆంధ్రసంఘం సానుభూతి

ఆంధ్రసంఘం, గ్రంథాలయం (కల్యాణి) యాజమాన్యమున జరిగిన బహిరంగసభలో వేమవరపు రామదాసు పంతులుగారి మరణమునకు విచారము తెల్పుచూ, వారికుటుంబమునకు సానుభూతి ప్రకటించుచూ తీర్మానం గావింపబడెను.

ఆంధ్ర వాణిజ్యసంఘం కార్యవర్గం వారు రామదాసు పంతులుగారి మరణానికి విచారం తెల్పుచు తీర్మానం గావించిరి.

బెజవాడలో సభ

మార్చి 25: నిన్న సాయంత్రం రామమోహన గ్రంథపుటక భాండాగారమునందు శ్రీ॥ ఘంటసాల సీతారామశర్మగారి అధ్యక్షతన కీ॥ శే॥ వేమవరపు రామదాసుపంతులుగారి మరణమునకు విచారసూచక సభ జరుపబడెను. అందు సి. రాజగోపాలాచారి, మల్లాప్రగడ చంద్రశేఖరరావు, నట్టూరు పాపయ్య, గాదిరాజు వెంకటేశ్వరావుగార్లు రామదాసు పంతులుగారి సుగుణములను గురించి విపులముగా మాట్లాడిరి.

కీ॥ శే॥ కస్తూరిబాయి

పలివెండ్ల హనుమంతరాయ గ్రంథాలయమందు జరిగిన సభలో కస్తూరిబాయి గాంధీగారి మాతృకళ్ళ శ్రీ మంత్రి ప్రచారకసభవారి యాజమాన్యమున జరిగెను. అందు డా॥ అచ్చియాంబ, మల్లెల రామమూర్తి రాయగ్రాలు సీతారామాంజనేయులుగా ప్రసంగించిరి.

జాన్పేట, మార్చి 21.

కస్తూరిబాయి మరణమునకు సంతాపము తెలుపుటకు నేడిక్కడ పౌరులసభజరిగి కస్తూరిబాయి స్మారకమందిరానికి, ధనం సమకూర్చుటకు ఒక సంఘము నియమించబడెను. అ. ప్రె.

కీ॥ శే॥ యం. కృష్ణమూర్తి

గూడూరు లలితకళా సంఘ కార్యదర్శి యగు కృష్ణమూర్తిగారు నెల్లూరులో తమ బంధువులతో ఆకస్మికముగ మరణించారు. వీరికి గతనిబ్రవరిలోనే వివాహం జరిగింది.

కీ॥ శే॥ యశోదమ్మ

బాలికాపాఠశాలల సబ్ అసిస్టెంటు ఇన్‌స్పెక్ట్రెస్‌గా యున్న శ్రీ కె. యశోదమ్మగారు టైఫాయిడుచే 2 వారములకు పడి మరణించినదని తుని విలేఖరి వ్రాయుచున్నాడు.

సౌపాడా

కో॥ ఆపరేటివ్ స్టోర్సుకు శ్రీ వెన్నాదరుకునాథరావు, ఎ. కోదండరామ, రామచంద్రశేఖర, డి. ఎస్. రెడ్డిగార్లు డైరెక్టర్లుగా యున్నకోబడిరి.

తెనాలి

పంచాయితీబోర్డుకు కోటయ్య శ్రేష్ఠిగారు వుపాధ్యక్షులుగా యున్నకోబడినారు.

గిడుగు

కృష్ణాజిల్లా వాణిజ్యవ్యాయామ సంఘ సభ్యులు కలెక్టరు యు. వి. నెట్టరుగారు యధ్యక్షతను సమావేశమై కడపలో జరగనున్న పర్యటనకు నిర్ణయించుటకు ఒక మాస్టరును ఏప్రిల్ 1 వ తేదీనుండి ఏర్పాటు చేయుటకు తీర్మానించినారు. ఇందు నీరు, జేసు తయారు చేయుటకు అవసరమైన మర్మాలను కొనుటకు కావలసిన ధనమును సాంక్షన్ చేసినారు.

ఆంధ్రా బ్యాంకు తెనాలి బ్రాంచి

లక్కరాజు సుబ్బారావుగారు ప్రారంభోత్సవం జరిపారు:

లక్కరాజు సుబ్బారావుగారు ప్రారంభోత్సవం జరిపారు:—

మార్చి 5 వ తేదీన ఎంగూరు అంకరామయ్యగారి భవనమున ఆంధ్రాబ్యాంకు ప్రారంభోత్సవం ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు లక్కరాజు సుబ్బారావుగారు జరిపిరి. శ్రీపురమల్లు శ్రీరాములుగారు అధ్యక్షతవహించిరి.

సుబ్బారావుగారు ఆంధ్రబ్యాంకు స్థాపన వివరములను తెల్పి, నగరాజు పట్టాభిసీతారామయ్యగారు, వేమవరపు రామదాసు పంతులుగారు బ్యాంకు స్థాపన నిర్వహణములు ఎలా సాయపడినారో వివరించిరి. ఆంధ్రదేశంలో బ్యాంకింగు సంస్థలు విరివిగా లేకపోవడం విచారకరం అన్నారు. వ్యవసాయాభివృద్ధికి బ్యాంకులు అత్యవసరమని, ఇందుకు వ్యాపారస్థులు తోడ్పడాలనీ సూచించారు.

ప్రజల ఆహారడిపో

బెల్లారి వర్తక సంఘం యాజమాన్యమున ఏర్పడిన ఈ డిపో ప్రారంభోత్సవమును 25 వ తేదీన కలెక్టరు శ్రీ జోజరుగారు జరిపిరి. సంఘాధ్యక్షులు సుమంగూరు తిమ్మప్ప శెట్టిగారు వర్తకులు అధికారులతో గావించుకొనిన ఒప్పందమునకు త్రికరణ శుద్ధిగా అందరూ సహకరించ వలసిందని హెచ్చరించిరి.

మద్రాసు యూనివర్సిటి తెలుగుపరీక్షా పత్రాలు

ఆంధ్రపత్రికా సంపాదకులకు,

అయ్యా,

మద్రాసు విశ్వవిద్యాలయ ఇంటర్మీడియట్, బి. ఎ. తెలుగు ప్రశ్నాపత్రాలలో విద్యార్థులకు నిర్దేశించబడిన పాఠములలో లేని విషయములను గూర్చి ప్రశ్నించుట శోచనీయము. ఈ రుష్టి ఇటు కళాశాలలలో అధ్యాపకులు కానివారు ప్రశ్నపత్రములు నిచ్చువారుగ నుండుటవల్ల కలుగుచున్నది. కష్టపడి, నిర్దిష్టగ్రంథాలను పఠించి ప్రశ్నించేయుడెల ఇట్టిదోషములు, అన్యాయములు జరుగుటకు అవకాశమొందుచు తినగత్రద్ధ వారు జాగ్రుట లేదనుట క్రింద విదర్శములు చాలును.

ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రం (మొదటి పేపరు) 8 వ ప్రశ్నలోనుండలి రెండవభాగ ముఖ వార్షచరిత్రమున బాణుమప్రశంసించిన ప్రసిద్ధ ప్రాచీన కవులను వారి కవితలయందలి విశేషములగుణములను ఇవ్వనగె అను ప్రశ్న గలదు. తిరుపతి వెంకటకవులు రచించిన పంచరత్నాలు అసలు పాఠ్యగ్రంథము అందు మొదటనున్న పద్యములు పరీక్షకు నిర్ణయించలేదు. పై ప్రశ్నలోనుండు పద్యములను సంబంధించినది. ఇది తప్పు వార్షచరిత్రమున వేగు ప్రశ్నమే లేదు.

ఆరవప్రశ్నయందలి మొదటిభాగములో అర్థములు వివరించుట కిచ్చిన పదములలో "నిగర్వింపు" అనునది కలదు. ఇది నన్నయ భారతమందలి ప్రథమ స్వయంవరములో గలదు. విద్యార్థులకు నిర్ణయింపబడిన యూనివర్సిటీ టెక్స్టులో ప్రథమ ఆశ్వాసమున కొన్ని పద్యములు కలవు. ఈ పద్యము అందలిది. రెండవప్రశ్నలో రెండవ భాగమున "మీరు చదివిన రామాయణ భాగమున గలిగి, వాల్మీకి రామాయణమున లేని కథాంశములను తెల్పుకొని వాని ప్రాధాన్యమును బరిశీలింపుడి" అనునది ప్రశ్న కలదు. ఇంటర్మీడియటు విద్యార్థులకు ఈ విధముగ మూలగ్రంథములో పొల్చి వ్యత్యాసములను చెప్పునట్టి అలవాటులేదు. వారికి శక్తికి మించిన ప్రశ్నల నిచ్చుట అన్యాయము.

బి ఎ ప్రశ్నపత్రములలో 6 వ ప్రశ్నలో అర్థములు కలవు. బి. ఎ. విద్యార్థులకు నిర్ణయింపబడిన భారతమునందలి ఆదిపర్వ వధ లో పోడశ మహారాజుల పేర్లు, వాటి వంశములు సంబంధించిన ఉపాధ్యాయం యూనివర్సిటివారిచే మినహాయింపబడినది. సదర్భశీలిముగ ల. వ్యాఖ్యానాయుడు, అని ఇచ్చిన ప్రశ్నలలో ఈ పాఠ్యగ్రంథ మందలి "నీ అర్థంగుపు లెన్నియున్నియు దోసంబులై జనంబుల జాడం తెయుంగెయని అనునదికలదు. ఇది విద్యార్థులకు సంబంధములేని పాఠములోనిది. ప్రశ్నపత్రములనిచ్చువారు అర్థజ్ఞతో ప్రశ్నలు నిచ్చుచో ఆశ్చర్యతో వ్రాయు విద్యార్థులకు కొలువ్యయ మేగాక అన్యాయము కూడా జరుగును.

అందుచేత ప్రశ్న పత్రములనిచ్చువారు, పరీక్షకులు, పరిశీలకులు ఈ లోపములను గమనించి విద్యార్థులకు న్యాయము జరుగునట్లు చూడవలయును.

ఒక విద్యార్థి.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టరు నెం. 61228 రు

రిజిస్టరు నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 జేబురిసైజు కమలం 1-కి రు. 1-4-0

కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు జేబురిసైజు

కమలం 1-కి రు. 1-4 కమలం 1-కి రు. 1

రాళ్లుపెట్టిన నగలు అర్థర్లు బట్టి చేసి ఇవ్వబడును. బయటూరు అర్థర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

పాడికరు, దాడుద్యానికి

ఎక్కువ కూరలను పండించి

తినండి

ఒక అణాకు

మీకు కావలసిన్ని

కూరలు

ఈ రోజులలో పట్టణాలందు కూరలు ఎంత ప్రియంగా వున్నాయో మీకు తెలుసు. మునుపటికంటె యిప్పుడు కూరల ఖరీదు, మీరుపున్న పట్టణం బట్టి, రెండు రెట్లు, మూడు రెట్లు, ఇంకా హెచ్చుగానూ వున్నాయి కాని, మీరు అంత ఖరీదు పెట్టనవసరంలేదు. ఇంటియారో సర్వసాధారణంగా వారుకొనలేక కూరలను మీ దాక్షిలో (పెరటిలో) పండించుకోవచ్చు. ఒకి అలా అయినా పూర్తిగా ఖర్చు కాకుండా వీరెలో నాలుగో వంతుకుపైగా పండించవచ్చు: ఇది మీరు తెలుసునా ఆశ్చర్యపడినా ముఖమైనా చూడకుండా మీకు, మీకుటుంబానికి బోలెడు కూరలు లభించగలవు.

ఇప్పుడే మీరే ఎందుకు పండించకూడదు? మీ యింటి దాక్షి (పెరడు) చాలా చిన్నదైనప్పటికీ మీరు తినగల్గిన్ని కూరలు పండించుకొని, బయటకుపోకుండా సరిగా 15 లేదా 20 రూపాయలు ఖర్చుపెట్టి కొనుక్కోగలరు రోటమారి చద్దగాని, విత్తనాలు చద్దగాని మీకు విత్తనాలు సులువుగా లభించును. కాని, మీరు ఇంటిలో ఏమేమి విత్తు వున్నట్లయితే, ఈ విధానాలు వ్రాయండి —

ది ప్రొవిన్షియల్ అగ్రికల్చర్. నేషనల్ బాంక్ బిల్డింగ్, పర్వతి బాగ్, మౌంటురోడ్డు, మద్రాస్.

లేదా ది ప్రొవిన్షియల్ అగ్రికల్చర్. నేషనల్ బాంక్ బిల్డింగ్. మెర్కారా (సౌత్) లేక ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్, మద్రాస్.

CPH 5476.

మీ శరీరానికి, ముఖ్యంగా మీ పిల్లలకు, కూరలు చాలా మంచివి. ప్రతీవారూ రోజు చొప్పున ఒకటో రెండో కనీసం వండు కూరలు అవసరమని దాన్ని బట్టి మీ ఆరోగ్యం. అయితే, మీరు తినే కూరలు చేసుకో గలుగుతారు కాకుండా, మీ ఆరోగ్యాన్ని కూడా అభివృద్ధి చేసుకో గలుగుతారు.

శతమానికాదివేద్యాధులకు

లోహ భస్మకసింహారము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.

స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.

ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.

శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు నిత్యయమునకు దొరకును.

త్రిభువనజంగరాద్వివిధ్యవైద్యశాల,

కాకినాడ, తూర్పుగోదావరి.



DIAMOND READY DYERS
Dye your clothes at home at cheap cost in last and shining colours of Blue Pink Salmon Green Red Yellow Lavender Chocolate Violet and black. Any 16 cakes by V P or Rs. four only.
DIAMOND SOAP Co., Bombay4.

LADIES! DELAYED?
Don't worry! Take 'KUMARI' (pills) to restore your period & prevent conception as desired! Speedy & harmless results!! Price Rs 3. For obstinate cases Rs. 5 V P as. 12 extra
Frs. P. DEVEE, F D S., (M.A.)
Tollygunge· CALCUTTA
స్టాకిస్టులు: హారీ & సన్, 93 నైనాలాకారోడ్, మద్రాసు.

మీ పిల్లవాడు జబ్బుగానుండి అవస్థపడుచున్నయెడల బి. సి. పి. డబ్లియు.
గ్రైప్ మిక్చర్

దివ్యంగా పనిచేయును.
అజీర్ణము, పిత్తము, బంకవిరేచనములు, పండ్లువచ్చుకాలమున సాధారణముగ కలుగు జబ్బులు వగయిరా లన్నిటిని కుదుర్చును.
BENGAL CHEMICAL.
Calcutta :: Bombay.
ఏజంట్లు: ఎన్. దేశాయి గౌండర్ & కో, 41, లండరు పిది, మద్రాసు.

ఒక గంటలో గుణం!
నెర్వీటా
ఇంద్రియములనిత్తె, మూత్రపిండము, బలహీన పడ్డ నపుంసకుడన్న నిత్తె, పిల్ల పిరైనప్పిడిర్చుటకైన గట్టి పరిచును. అజీర్తియు, అగ్నిమాంద్యము, సరుకుల బలహీనము, నుస్తుపు, నడుమునొప్పి, శిరస్తాపము మొదలగువాటిని పోగొట్టి, ఇంద్రియ పటుత్వము, మానసశక్తి పరిగింపి లసంపు పుష్టిపరిచజేయును.
మెడా 48/-. చిన్నసీసా రూ. 2/8/-
(ఎ సి పార్సిలు 0-12-0 ప్రత్యేకం)
మెడికల్ ప్రాడక్ట్సు 79, వరదాచారిత్రియప్పన్ వీధి, జి. టి., మద్రాసు

రు 50 ల బహుమతి
సిద్ధ యంత్రము
లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టితే కాని పనులు దీన్నిధరిస్తే తప్పక సాధింపవచ్చు. ఇది మహాప్రభావం కలది. దీని కోసం కరిసనియమాలు అవలంబించవలసిన పనిలేదు. దీనివల్ల ఆందరు వసులుదురు. శత్రువులు పలాయన మౌతారు. దుష్ట గ్రహాల బాధలు తొలగుతవి. పరీక్షలు, వ్యాపారం, లాటరి, రేసు, వ్యాజ్యాలు, ఉద్యోగము మొదలైనవాటిల్లో జయం కలుగుతుంది. సంతానం సంపత్తు పొందవచ్చు. ఇది నిజంకాదని రుజువుచేస్తే రు 50/-ల బహుమతి యిస్తాం. ఖరీదు రాగితాలెత్తు రు 2/4, పండితి రు 3/8, బంగారపుది రు 10/-లు. జాబులు యింగ్లీషులో వ్రాయాలి.
SARWARTH SIDHI ASHRAM,
No.11, Habibpur P.O. Ekan_a-sarai (Patna)

HONEY
Naturestonic
FOR YOUNG & OLD
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

బెంగాల్ ప్రభుత్వంపై చరఖాసంఘం దావా

సంఘ పక్షంగా కోర్టుడిక్రీ

కలకత్తా, మార్చి 24:

అఖిలభారత చరకాసంఘం బెంగాల్ ప్రభుత్వంపై వేసిన దావాలో చరఖా సంఘానికి అనుకూలంగా నేడు కలకత్తా హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి ఎ. యస్ యస్ లతీఫ్ రహమాన్ గారు తీర్పునిచ్చారు.

బొంబాయి చరఖాసంఘం చట్టరీత్యా గా ప్రకటించబడనేరదు గనక, దాని మేనేజిమెంటులో వున్న బెంగాల్ శాఖ ఆస్తిపై అధికారాన్ని తీర్మానించి, పోలీసులు 1942 అక్టోబర్ 11 వ తేదీన సోదాలో అధీనం చేసుకున్న వస్తువులను తిరిగి బొంబాయి సంఘానికి చేయవలసిందని న్యాయమూర్తి డిక్రీ ఇచ్చెను.

ఆసాం కౌన్సిలు వాయిదా

కోరం లేకపోవుటచే

షిలాంగ్, మార్చి 27:

ఆసాం కౌన్సిలు నేడుదయం 11 గంటలకు సమావేశమైనప్పుడు 10 మంది సభ్యుల కోరంలేకపోయినకారణమున సభ రేపటి వరకు వాయిదా వేయబడెను. 23 నిమిషములసేపు గంట మ్రోగెను. అయినప్పటికి నిర్ణీత సంఖ్య సభ్యులు హాజరుకాలేదు. 8 మంది సభ్యులు మాత్రమే యుండిరి. సభ్యుల అభిప్రాయం అడిగి అధ్యక్షురాలు మిసెస్ జుబీదా రహమాన్ గారు సభను రేపటికి వాయిదా వేసిరి. అ. ప్రె.

ప్రతిష్టంభనమును తొలగింపవలెను

రాజప్రతినిధికి నేషనలిస్టు లీగు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 25:—

ప్రజాప్రతినిధులను నాయకులను సమావేశపరిచి, దేశములో నేర్పడిన రాజకీయ ప్రతిష్టంభనమును తొలగింప రాజప్రతినిధి పూనుకొనవలెను. కేంద్రమున బలీయమగు జాతీయప్రభుత్వ మేర్పరుపవలెనని ఆయన ఆహ్వానము గావింపవలెను అని కోరు తీర్మానమును నేడు అ. భా. నేషనలిస్టు లీగువారు గావించిరి. జమ్నాదాసు మెహతాగారి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభ నేడు సమాప్తమయ్యెను.

బాధ్యత వహింప సంసిద్ధులై యున్న వారితో కూడిన ప్రభుత్వమునే యేర్పరుపవలెనని తీర్మానము కోరెను. భారతదేశము యొక్క సైన్యరక్షణ బాధ్యతను స్వష్టముగాను, నిర్ద్వంద్వముగాను ప్రకటించిన రాజప్రతినిధిని సభవారు అభినందించి, ఈ ప్రకటన మూలకముగా దేశమును భిన్నాభిన్నము చేయవలెననికోరు వారి శక్తులు సన్నగిల్లునని ఆశించిరి. భారతదేశము యొక్క బాధ్యతను రక్షింప దేశప్రజలు కృతనిశ్చయులై యున్నారని సభవారు ఉద్ఘాటించి, ఏప్రిల్ 30 తేదిన 'అఖండ హిందూస్థాన్ దేశ' పరిగణింపవలెనని కోరిరి.

గత డిసెంబరు మాసములో అమృతసరు హిందూమహాసభ అధ్యక్షు ఊరేగింపుపై జరిగి యుండిన లాఠీఛార్జిని సభవారు నిరసించి, మహమ్మదీయులు ఆత్యధికముగా నున్న రాష్ట్రములలో హిందువుల ప్రాథమిక హక్కులను రక్షింపవలెనని ఇండియా ప్రభుత్వమును కోరిరి. అ. ప్రె.

మిత్రదేశాలకు ఇంగ్లీరాజు వాగ్దానాలు

నేపుల్సు, మార్చి 27:

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు దెలుపుచున్నాడు:—

ప్రజలెన్నుకొన్న పార్లమెంటు ఏర్పడినా రాజ్యాంగ మార్పులను కోరినప్పటికి అందుకు తాను సమ్మతింపనట్లు విక్టరు ఇమాన్యుయల్ రాజు బ్రిటను అమెరికా దేశాలకు వాగ్దానంచేస్తూ నరుక జనపరిమాణంలో వ్రాసిన ఒక పత్రములోని విషయాలను మార్షలు బాడోగ్లియో నేడు బయటపెట్టెను. ఆ పత్రములో మిత్రదేశాలవారికి యీ క్రింది 6 వాగ్దానాలు గావింపబడియున్నవి.

(1) ఇటాలియను ప్రభుత్వం రోము నగరం చేరేదాకా ప్రస్తుత మంత్రివర్గమే అధికారంలో నుండును- (2) జర్మనులను రోమునుండి తరిమివేయుటతోడనే మంత్రివర్గపు విస్తరణ జరుగును. (3) శాంతి ప్రకటింపబడిన మీదట నాలుగు సెలలలోగా ఎన్నికలు జరిగింపబడును. (4) పరిపాలనా విషయాలను చక్కబరుచుటకు అవును పార్లమెంటుకు హక్కు యివ్వబడును. (5) ఇటలీకి స్వతంత్రదేశ హక్కులు యుండవలవు. (6) ప్రజాభీష్టమును అనుసరించి రాజు నడుచుకోగలడు. చర్చిలుగారు గతమాసమున కామన్స్ సభలో వెల్లడించిన అంశాలకు యివి పోలియున్నవి.

హంగరీ ఆక్రమణ

హంగరీ ప్రధాని అంగీకరించలేదు

ఇస్తాన్‌బుల్, మార్చి 27:

హంగరీలో నాజీలకు సంపూర్ణంగా అనుకూల వాతావరణం ఏర్పడినగానే ఒక విదేశాంగ వ్యవహార రాయిటరు ప్రత్యేక విలేఖరితో ఇటు వర్ణించెను. మాజీ ప్రధాని కౌలే ఎత్తుకు లేకనే, బర్లిన్‌లోని హంగరీ మంత్రి పిట్లగుతో సంప్రదించెను. 15 జర్మనీ డివిజన్లను హంగరీలోకి పంపుతామని జర్మను లన్నారట. రహస్యంగా ఈ సంప్రదింపుల విషయం అడ్మిరల్ హార్థీకి తెలియజేయబడినది. హార్థీ అంగీకరించాడు.

ప్రధాని కౌలే జర్మనుల ప్రతిపాదనలను అంగీకరించలేదు. ఆయన రాజీనామా ఇవ్వగానే నాజీ పక్షపాతియగు బెలా ఇష్టెడి (మాజీ ప్రధాని)ని అధికార స్వీకారం చేయమన్నారు. అతడు తనవల్ల కాదన్నాడు. ఆ పైని ఇప్పటి ప్రధాని అంగుకు పూనుకున్నాడు. జర్మనీసేనలకు హంగరీలో వైరుధ్యం ఎక్కడా జరగలేదు. అడ్మిరల్ హార్థీ సందేశం హంగరీసేనల కన్నిటికి అందకపూర్వం మాత్రం కొన్ని జర్మనీ హంగరీ సైన్య విభాగాలకు ఘర్షణ జరిగింది.

మాజీ హంగరీ ప్రధానికి టర్కీలో ఆశ్రయం

అంకారా, మార్చి 27:

మాజీ హంగరీ ప్రధాని యస్. కౌలే గారికి ఆశ్రయం ఇవ్వడానికి టర్కీ ప్రభుత్వం అంగీకరిస్తుందని ఇక్కడి విషయజ్ఞులు విశ్వసిస్తున్నారు.

కొన్ని హంగరీదళములు ప్రభుత్వప్రత్యర్థి హుటా బుడాపెస్టు నగరానికి వాయవ్యాన బాకోనీ అడవులలో బాలాటోన్ సరస్సు ప్రాంతంలో తల దాచుకున్నవనీ, అక్కడి నుండి నాజీవిరుద్ధచర్యలు సాగిస్తారని తెలియవచ్చింది. ఆ ప్రాంతానికి యుగోస్లావియా సరిహద్దు దాపులోనే వున్నది.

రుమేనియా ప్రధాని

ఇస్తాన్‌బుల్, మార్చి 27:

రుమేనియా ప్రధాని మార్షల్ ఆంటొనెస్కూ హిట్లరును సందర్శించి సోమవారం నాడు తిరిగి స్వదేశం చేరుకున్నాడని తెలుస్తున్నది.

"ఇతరులు ఏమి అనుకుంటే మనకేమి?"

జనరల్ డీగాల్ ధైర్యం

అల్జీర్సు, మార్చి 27:—

"ప్రపంచానికి ఫ్రాన్సు స్వాతంత్ర్య భిక్ష పెట్టింది. సర్వదా ఫ్రాన్సు స్వాతంత్ర్యం కోసమే పోరాడింది. ఇతరు లేమనుకున్నా మనం లెక్క చేయరాదు. ఫ్రాన్సు 'జాతీయాత్మచేయగల ప్రకటనే మనం గమనించవలసింది" అని నేడు ఫ్రెంచిరాజ్య సలహా దార్లసభలో డీగాల్ సేనాని ప్రకటించెను.

యుద్ధిఖైదీలు తిరిగి వచ్చేంతవరకు సభ ఎన్నికలు ఆపుచేయవలసిం దని కమ్యూనిస్టు గ్రెనియర్ చేసిన ప్రతిపాదనపై జరిగిన చర్చ సందర్భంలో జనరల్ డీగాల్ పైవిధంగా ప్రసంగించెను.

లండనులో విమానదాడి హెచ్చరిక

లండన్, మార్చి 28:

లండనులో నిన్న విమానదాడి హెచ్చరిక జరిగెను. కొంతసేపు తరువాత భద్రి నాదం వినవచ్చెను. శత్రువిమానాలు లండను ప్రాంతానికి రాలేదు. ఇతర స్థలములమీద శత్రు విమానాలు కొంత తీవ్రంగా బాంబులు పడవేసెను. శత్రువిమానదాడి తీవ్రత పశ్చిమ ఇంగ్లాండులో ఎక్కువగా నుండెను

రాయిటర్

చర్చిల్ ఓటమి

1 వ పేజీ తరువాయి

గవర్నమెంట్ స్థానాలలోనుండి, ప్రకటించడం యెందుకు జరిగింది." అని ఒక కన్సర్వేటివ్ సభ్యుడు గ్రీన్‌వుడ్ నడిగెను.

గ్రీన్‌వుడ్: "మా పార్టీ వ్యవహారం నా సంగతిగాని, తమ కక్కరలే దావిషయం. ఈ వోటింగ్ విద్యాసంత్రిపై విశ్వాస రాహిత్యప్రకటన కాదని నా అభిప్రాయం. అయితే సభ్యుల మనస్తత్వం (ఒక్కవోటు తేడాలో సైతే నేమి) ప్రభుత్వానికి ఇందు మూలంగా బోధపడింది. పురుషులైనా, స్త్రీలైనా ప్రజా(ప్రభుత్వ) సేవకుల కందరికి సమానాదరణ వుండవలెనని సభ్యుల మతం. ప్రభుత్వంకూడా తమ మతం వెంటనే మార్చుకోగలదని ఆశిస్తున్నాను."

డాక్టర్లు: టీచర్లు

డాక్టర్ల విషయంలో లింగభేదం పాటించి బహుశ కొన్నిటికి తక్కువ ఇస్తున్నారా? మరికి అవిభేదం టీచర్ల విషయంలో ఎందు కుండవలె నని లేబర్ పార్టీ సభ్యుడు డాక్టర్ హాడెన్ గెస్టు చర్చలో ప్రశ్నించెను.

కష్టులకు 5 లక్షల గ్రాంటు

మదరాసు, మార్చి 28:

మదరాసు ప్రభుత్వంవారు 1944 సం॥ లోగా ఖర్చు ప్రారంభింపవలసిన పట్టిమెంటరీ బడ్జెటు అంచనాలు నేడు ప్రకటించిరి. అందు మదరాసునగరంలో పైదా పటాలోను వంటచెరకు సేకరించి సప్లయిచేయుటకు మరొక రూ 5 లక్షలు అదాన్సుగాయిచ్చుటకు సూచించిరి. అదివరకు రూ 5 లక్షలు యిచ్చియుండిరి. ఇంకను, ఫెరుపుడు రేషనింగు స్కీముప్రకారం నియమించిన గ్రామ ఉద్యోగులు సిబ్బందికి 17,000 ఖర్చునవనియు మిగిలినది కర్రకొనుటకు వినియోగించి, విద్రయించుటగలవ రాబట్టుకొన బడువరిగను సూచింపబడెను.

చేతికాగితపరిశ్రమ

చేతికాగితం పరిశ్రమను ప్రోత్సహించుటకై ప్రభుత్వంవారు తలపెట్టిన స్కీములో మూడు ఉత్పత్తి కేంద్రాలను యేర్పాటు చేసిరి. ఒకటి బెజవాడలోను, రెండు దత్తమండలాలలోను పనిచేయుచున్నవి వాటికి 58,000 ఖర్చు మంజూరు చేయబడినవి. ఖర్చంతా తిరిగి రాగలదు.

మదరాసులో కొగచేపనపట్టుటకై పడవలు కలలు తగూరు చేసుకొనుటకు జాలరుకు రూ. 7,200 ఋణమివ్వ నిశ్చయించిరి.

ప్రమాదభయం ఖర్చు

1942 సెప్టెంబరులోగా యీ రాష్ట్రంలో విమానదాడి వస్తే గాయపడువారికి చికిత్స చేయుటకు మధ్యరాష్ట్రముల ప్రభుత్వంవారు అకోలా, అమరావతి ఆస్పత్రులలోను 4 నుండి 5 వందలు పరుపులు ఏర్పాటు చేయుటకు రూ. 1,05,133 ఖర్చు మంజూరు చేయబడెను. ఆ అవసరం లేకపోయినను, యీ ప్రభుత్వంవారు ఆ నష్టం భరించాలి కనుక యీ సంవత్సరం ఖర్చులలో నది చేర్చబడెను.

నాట్యగోష్ఠికి చందా

నేషనలు వారుఫంటు శాఖక్రింద ఆసేర బాధితులు ఖర్చులు సప్లిమెంటరీ బడ్జెటులో చేర్చబడినవి. అందు నాట్యగోష్ఠి చందాయు, తమిళ దినపత్రిక బకటి (ద్రవిడను) నడపిం చుటకు ఖర్చును చేర్చబడెను.

బంగారంపన్ను నిరసనోద్యమం

మదరాసు బహిరంగసభ తీర్మానం

మదరాసు పౌరుల బహిరంగసభ నిన్న సాయంకాలం నెంటుమేరీహాలులో మేయరు డా॥ సయ్యిదు మునియంతుల్లాగారి అధ్యక్షతను జరిగినపుడు, వస్తువిక్రయం పన్ను బంగారు నెండ వ్యాపారానికి, వర్తింపజేయుట నిరసింపబడెను. మేయరుగా రుపన్నసిస్తు, యీ పన్నువలన పలుపురు వ్యాపారస్తులు వ్యాపారం వదలుకొనవలసి వచ్చునియు, అందువలన ప్రభుత్వంవారికి రాబడిపన్ను తగ్గిపోయినవారికే నష్టంవచ్చునని యు చెప్పిరి. సీ. సుబ్రహ్మణ్యశెట్టిగారు మున్నగు వారుగూడ పన్నుకి నిరసనము దెల్పుచు ఉపన్యసించిరి.

దక్షిణఇండియా వాణిజ్య సంఘమువారు గూడ బంగారం వ్యాపారంపై పన్నుకి నిరసనం దెల్పుచు ప్రభుత్వంవారికి వ్రాసిరి.

ఉద్యోగుల మార్పులు

డి. జె. సి. క్రాలిగారు ఐ. సి. ఎస్ అడిషనలు అండరు సెక్రటరీ 6 వారాలు సెలవొసంగబడిరి.

ఎం. వి. సుబ్రహ్మణ్యం గారు ఐ. ఎస్. విద్యాశాఖ కార్యదర్శి ఫిబ్రలు 10 నుండి 1 నెల సెలవొసంగబడిరి.

కె. రామారావు మీనను ఐ సి. యస్ గారు విద్యాశాఖ కార్యదర్శిగ నియమింపబడిరి.

రా. సా., ఆర్. రాజగోపాలముదలియారుగారు రాష్ట్ర కార్మిక సప్లయిసంఘ కార్యదర్శిగా నియమింపబడిరి.

డి. మహంతి గారు

కృష్ణాజిల్లా కలెక్టరు డి. మహంతిగారు జబ్బుగ నున్నందున యీనాలుగు నెలలు సెలవొసంగబడును.

ఫైన్ ఆర్టస్ సొసైటి

ఫైన్ ఆర్టస్ సొసైటి అధ్వర్యాన త్యాగరాయ నగరంలో లేడీ పంక్‌ట్రామన్ అధ్యక్షతను సంవత్సరాది వుత్సవం జరిగింది శ్రీమతి జెంగుమారు నాగరత్నం పాటకచేరి చేసింది. ఫైన్ ఆర్టస్ అకాడమిలో శ్రీ గోపినాథ్ తంగమణి భరతనాట్యప్రదర్శనం జరిగింది.

ఫ్రాన్సుపై విమానదాడి

లండను, మార్చి 27:

అమెరికను విమానాలు నిన్న ఫ్రాన్సు మధ్య భాగమున, ఆగ్నేయభాగమున కల జర్మను విమానాశ్రయములను బాంబుచేసెను.

రాయిటర్.

సిరియా స్వాతంత్ర్యం

సాడి అరేబియా అంగీకారం

వాషింగ్టన్, మార్చి 28:

సౌదీ అరేబియా దేశం సిరియాలో తమ విధానమును కాన్సులేటు జోర్దాన్ సరిహద్దు సిరియా స్వాతంత్ర్యాన్ని అంగీకరించినట్లు నేడు ప్రకటింపబడెను. ఈ చర్య ఆరబ్ దేశాల వ్యతికి కొత్త విశ్వాసముగా వెంచబడుచున్నది.

రాయిటర్.

బర్మాయుద్ధం

1 వ పేజీ తరువాయి

ఈ లోయపై జరిగిన మొదటి విమాన యుద్ధమునందు శత్రువిమానాలు చాల నష్టమయినట్లు వివరాలు వచ్చినాక తెలియగలదు.

అమెరికా విమానాల విజయం

అమెరికా మెరుపు విమానదళమొకటి బర్మాగగనంలో శనివారంనాడు జపాను ఫైటరు విమానంలో యుద్ధంచేసి యిరువురు జపానికులను గోల్పోయినను 7 జపాను విమానాలను పడగొట్ట మరో 5 దెబ్బగొట్టెనని జపానిక విలేఖరి వ్రాసెను. నేలను రెండు విమానాలను నాశనంచేసి, మరి మూడింటిని గూడ దెబ్బగొట్టెని.

18 వ తేదీన పీరే శ్వాబో, అనిశేకను, ఫ్లయింగ్ టైగర్సు అను జపాను విమానాలపై దాడులుచేసి 45 విమానాలను నాశనం చేసిరి

పాడుజుఖ్ ముట్టడి

బర్మారోడులు సంగులపురం జరిగిన పిమ్మట స్టిలువెల్లుగారి చీనాసేనలు జంగిబూమునకు దక్షిణమున 6 మైళ్లలో నున్న హాకాంగులు యంగువరకు జపాను సేనలను తరిమివేసెను. మగాంగులో యకు ఆడ్డ ద్వారంవంటిది. జపానువారు 200 శవాలను, చాల టాంకు విధ్వంసక శకటములను, బ్రెరగను బండ్లను యిటర మందుగుండును వదలి పారిపోయిరి. రోడునకు పడమరన కొండలవైపు వారు పారిపోయి వుండగా చీనాసేనలు వారిని వెంబడించుచున్నవి.

ఈలోగా చీనా - అమెరికా సేనలు అడవిమార్గాల నుండి ఎడమవైపు గ రోడువైపువచ్చి, దక్షిణాన్ని 6 మైళ్లు మారంలో నున్న పాడుజుఖ్ పురు రెండు వైపులనుండి ముట్టడిచేసినవి ఆ పురు వెలుపల యిప్పుడు యుద్ధం జరుగుచున్నది స్టిలువెలు సేనాని కప్పదాటుల యుక్తిలో నిడయొక భాగం చీనివలన పారిపోతున్న శత్రువైక దళములకు రెండువైపుల దారిలేకుండ పోవును జంబూబూను చేర పిలులేక పారిపోయిన శత్రుసేన లిప్పుడు హాకాంగులాయంగు ఉత్తరమునలిచి పోరాడ్డ మవుచున్నవి

22 వ తేదీన మిత్రబాంబులు శత్రునివాసములమ్యాను చూచ్చుకొని పోయినవి. వారి టాంకుదళమునకు కొల్బలమునకు చాల ఎడముండెను. కొబ్లేలు జెనుకకు తగ్గుచుండుటగాంచి శత్రువులే వారిపై ఫిరంగులు ప్రేల్చిరి. విమానాంకులను ఫిరంగు లెదుర్కొనను ధైర్యంతో నిలచినవి. చీనా సేనలు తమ స్థానాలు మీద శత్రు లేరుగు దాడుల నరికట్టినవి.

అ. ప్రె.

కోవెల్ చుట్టేయబడింది

లండను, మార్చి 28:

కోవెల్ ఈ పాటికే రష్యనులు చుట్టివేసి యుందురని ఇక్కడివారికి విమానముల ద్వారా సందేశము అందజేయబడుచున్నవనీ జర్మను వార్తాసంఘము తెలుపుచున్నది.

రాయిటర్.

రష్యా యుద్ధం

1-వ పేజీ తరువాయి

తిరుగాడుచున్నారు. రుమేనియాలో మొన్నటివరకూ జర్మనుసేనాపతి వినాక్‌మాన్ స్టీన్ గారికి సైనికకేంద్రంగావున్న జస్సీలో సోవియటు శతఘ్నులమోత వినబడుచున్నది. ప్రుత్‌నది ఎడమగట్టున రష్యనుల పురోగమనము తీవ్రముగుచున్నది. జర్మనులు ఈ ధాటిని ఆపలేకపోవుచున్నారని తెలియుచున్నది. అనేకమంది జర్మనులు నదిలో పడి మునిగిపోయిరి. బర్, డినిస్టర్, డ్నిపర్ నదుల నద్ద ఏగతి పట్టినదో ప్రుత్ నద్దగూడా అదేగతి పట్టనున్నదని జర్మనులు గ్రహించిరి. మార్షల్ ఝుకోవు తమ పక్ష సైన్యము అప్పుడే కాటియన్ కొండల మెడట్లో పోరాటమును సాగించుచున్నారు. డినిస్టరు నది రెండు వైపులా సాగిపోవుచు కార్పాటియన్ హంగేరియన్ సను ప్రదేశములకు వావు రోడ్లకు చాలాదగ్గరలో ఉన్నది. బుకలీనాలో ప్రుత్ కనుమ గుండా హంగేరియన్ ప్రదేశంలోకి పోవు రైలు మార్గమునకు చేరుకొనిరి. డినిస్టరు ప్రుత్ నదులమధ్య తమ సేనలను రెండవ కలపుటకు మార్షల్ ఝుకోవు మార్షల్ కోనెవ్ గారు ప్రయత్నించుచున్నారు. ఈ రెండు సేనల మధ్య ప్రస్తుతం 15 మైళ్ల దూరము మాత్రమే వున్నది. ఝుకోవుగారు సేనలలో నిర్మపుటకి పుత్తరమున 2 మైళ్ల దూరములో ఉన్నవి మార్షల్ కోనెవ్ గారి సేనలు పడమటినుండి వీరిని చేరాలని చూచుచున్నవి. మార్షల్ కోనెవ్ గారు 2 రోజుల్లో ప్రుత్‌నదికి చేరిన తరువాత తూరుపుగట్టున 2 రోజుల్లో 80 మైళ్లు ప్రవేశమును ఆక్రమించబడినది.

ప్రుత్‌కు పడమటిగట్టునవున్న గ్రామములపైనుకు రష్యనులు గుండ్లను వదలి అక్షరాజ్యప్రదేశంలోని ప్రధానముగా అక్షసైనికులను సంహరించిరి. నదిని దాటి వెనకకు పోదలచిన జర్మన్ సైనికులనేకులు సోవియటుధాటికి తాళలేక నదిలోపడికొట్టుకొనిపోయిరి లేక హతులైరి. తూర్పు వైపునకు వచ్చినరష్యను ధాటికు జర్మనులు నిశ్చేష్టులైరి. వారు బెంగేబియా ప్రాంతంలో తమ ఆయుధములను వదలివేసిరి. జర్మనులకు పారిపోయే ఆశకూడా పోయింది ఎదురుల్లనంటే డినిస్టరునది ఉత్తరముగా ఉన్న ప్రాస్కురావులోని జర్మన్ రుమేనియన్ సైన్యములను రష్యనులు చేటాడుచున్నారు. ఇక్కడ ఉన్నటువంటి జర్మను సైన్యములు ఉత్తర పశ్చిమములనుండి నొక్కివేయబడి వుబిస్థానదిలోయ గుండా డినిస్టరుగట్టున యింకా వారిచేతులలో ఉన్న కొద్ది ప్రదేశంలోకి పోవుచున్నారు కాని, దానికి అవతలివైపున మార్షల్ కొనేవుసేనలు సిద్ధముగా నున్నవనీ, నదిని గనక దాట ప్రయత్నిస్తే చావగొట్టెదరనీ వీరికి తెలియకపోవచ్చును.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 29:—

వేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్టు గిడ్డంగులు) క్రొత్తరకం మెషీనవస్తు డిటో ఆపీసులెం 73-2-0: 74-4-0 వేరుపెనగ మూడి (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది) 1 కి రెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ పేల్చిటాక్సుతో నడుపగల దన్నా 18-19-2-9; కొబ్బరికాయలు (పిలోసు రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరదాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం 210-0-0

నవక్కెర: కాస్టరు 48-3-3. 49-8-3

బంగారు. వెండి: నవరసు 1-కి (దోకు రకం) రు. 53-0-0: నవరసు 1కి (చిల్లరరకం) 53-4 0: పెట్లా బంగారు తులం 75-0-0: గోల్డు మూసా తులం 1 కి 74-0-0: నీలు వెండి తులము 100 కి (రెడి) 145-0-0: తులం వెండి 1 కి 1-8 0.

స్వదేశీ మిల్లునూలు: మదరాసు మిల్లునూలు 20" నెం. (10 పౌ॥ల కట్ట) బూడిదెరంగు 14-13 0: 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు 11-4-0: 60 నెం. II(5 పౌనులు) బూడిదెరంగు 20-10 0 80 నెం (5 పౌనులు) 30-0-0

(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) 14-4-0: 40 నెం కామదేను(10పౌ॥) 22 8-0: 60 నెం పయనీరు (5 పౌను) స్టాకులేదు 60 నెం యస్. కొబారి (11 వ రకం పౌ॥ 5 కట్ట) 21-8-0 60 నెం. అళగప్ప కొట్టన్ (5 పౌను) 21-4-0 80 నెం పయనీరు (5 పౌనులు) స్టాకులేదు 80 నెం యితరరకాలు (5 పౌనులకట్ట) 29-4-0: 100 నెం పయనీరు స్టాకులేదు. డిటో యితర రకాలు స్టాకులేదు.

బొంబాయి ధరలు

బొంబాయి, మార్చి 29:—

సరిలా ప్రత్తి	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
మార్చివాయిదా	437-4	437-8
మే	445-0	445-8
జూలై	448-0	449-0
వెంటి హాజరు	139 0	139 0
,, పెటిలెమ్మంబటువాడా	136 0	137 0
బంగారు హాజరు	72-6	77-4-0
,, పెటిలెమ్మంబటువాడా	72 6 0	77 4-0
కదరను	50 8	53 4

న్యూయార్కు ప్రత్తి మార్కాటు

న్యూయార్కు, మార్చి 28:—

న్యూయార్కు ప్రత్తి: మే 20.84/20.85: జూలై 20 50/20 50: అక్టోబరు 20.05/20.06: డిశెంబరు 19.87/19.87 జనవరి 19 81/19 81 మార్చి 19 69/19 69 మిడ్లింగ్ హోల్డు నూలెం (గరిష్టరకం) 20-98 (కనిష్టరకం) 20-83

మేనెల వాయిదా ధరలు

నేటి ప్రారంభం నెం	20.92
నిన్న ,,	20.91
నేటి ముగింపు నెం	20.84
నిన్న ,,	20.88

జిన్నాకు కానుక

లాహోరు, మార్చి 29:

పశ్చిమోత్తర రైల్వే ముస్లిం పనివారల సంఘంవారు యం. ఏ. జిన్నాగారికి స్వాగత పత్రము కానుక సమర్పించి తమ కష్టనిష్ఠురములను తెలుపుకొనిరి. ముస్లిముల సంఖ్యాధిక్యతగల పంజాబు పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రం సింధులెలుచిస్థాన్ ప్రాంతాలలోపోయే రైలుమార్గము పశ్చిమోత్తర పాకిస్థాన్ రైల్వేయని నామకరణం చేయవలెనని వారు స్వాగత పత్రంలో కోరిరి.

అ. ప్రె.

శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానము చారిటీసు, మదరాసు.

1943-వ సంవత్సరము డిసెంబరునెల 31-వ తేదిన

సంక్షేప బాలన్సుషీటు.

మూలధనము, జవాబుదారియైన అప్పులు.	రు.	అ.	పై.
అప్పువలసిన చిల్లరనిల్వలు వగైరా	6,910	1	1
నాణెము, చోలుకంట్రాక్టరు డిపాజిట్టు	14,771	6	8
సిబ్బందికి సెక్యూరిటీ డిపాజిట్టు	1,580	0	0
విద్యార్థుల కాషన్ డిపాజిట్టు. యితరడిపాజిట్టు...	4,336	12	7
స్కాలర్‌షిపుపండు	2,862	2	5
డిప్రిషియేషన్ ఫండు	1,901	8	10
ప్రావిడెంట్ ఫండు	4,095	0	2
ఎండోడ్ ఫండ్సు అండ్ వడ్డీలెక్కు	9,111	3	8
పండు తిరుపేంగడు ట్రస్టు శెట్టి దాలికాపారశాల ఫండెడ్ కాపిటల్ & మానేజిమెంటు రిజర్వు	26,452	8	10
రిసర్వు ఫండ్	10,374	9	11
మినలేనియస్	7,989	14	6
మూలధనము	23,13,289	3	10
రూ.	21,32,971	8	6

సొత్తులు, ఆస్తి.	రు.	అ.	పై.
స్థిరసొత్తులు	19,73,213	7	4
వాహనములు, అమ్మవారి ఉత్సవసామానులు	42,367	5	1
ఫర్నీచర్, ఎలక్ట్రిక్ ఫిట్టింగులు, ప్లాంటు & మెషినరి వగైరా	30,006	11	9
అమ్మవారి ఆభరణములు	45,255	13	4
వెండి, ఇత్తడిపాత్ర సామానులు	11,214	14	11
భోజనసామగ్రి వగైరాలు	3,067	14	10
చిల్లరఅప్పులు, బాకీలు, డిక్రీమొత్తములు. వడ్డీలు వగైరా	39,521	3	1
గవర్నమెంటుబాండ్లు, ఇండియన్ బ్యాంక్ ఫిక్సెడ్ డిపాజిట్లు	2,31,575	9	10
సిబ్బంది సెక్యూరిటీ డిపాజిట్లు వగైరా	691	2	7
పండు తిరుపేంగడు ట్రస్టు శెట్టి దాలికాపారశాల.	25,977	8	0
ఇరుప్పురొక్కం, బ్యాంకివగైరా	30,082	13	9
రూ.	24,32,971	8	6

MEMBERS OF THE COMMITTEE OF MANAGEMENT.

1 Sri C. V. Raghava Chetty, Dharmahartha & President
2. Sri C. Venkatesam Chetti, B.A., B.L., Advocate.
3. Sri V. E. S. Gupta, Manager, The India Electric Works, Ltd
4 Sri P. V. Radhakr